జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | బుధవారం 18 నవంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :295 | పేజీలు : 12 | వెల : 3/-

9440231967 | PRGI No. APTEL/26/A0119,

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏజెంట్లకర్త ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

సంవత్సరం: శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం: ఆశ్వయుజ మాసం ఋతువు: శరద్ ఋతువు ఆయనం: దక్షిణాయణం విశేషం: అమావాస్య, దీపావళి, నరక చతుర్దశి, లక్ష్మీ పూజాసూర్యోదయం: 6.03 సూర్యాస్తమయం: 5.19 చంద్రోదయం: 5.49 చంద్రాస్తమయం: 4.46 తిథి: బహుళ చతుర్దశి ఉ. 10.26 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: స్వాతి పూర్తిగా ఉంది యోగం: ఆయుష్మాన్ తె. 3.44 వరకు, తదుపరి సౌభాగ్యం కరణం: శకుని ఉ. 10.26 వరకు, తదుపరి చతుష్పాదం రా. 10.43 వరకు, తదుపరి నాగం

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



శబరిమలలో తిరుపతి తరహా

మెగా ప్రాజెక్టు

- కేరళ సీఎం కీలక ప్రకటన
- తిరుపతి మోడల్‌లో శబరిమల అభివృద్ధి.. కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం
- అయ్యప్ప భక్తులకు అత్యాధునిక వసతులు
- సమగ్ర మౌలిక వసతుల కల్పన
- కొచ్చి విమానాశ్రయంలో 5,000 చదరపు అడుగుల్లో ప్రత్యేక సేవా కేంద్రం
- భక్తుల రాకను మరో 50 శాతం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం



వాయు కాలుష్యంలో

40 శాతం బాధ్యత నాదే

- రవాణా రంగం నుంచి వెలువడుతున్న ఉద్గారాలపై కీలక వ్యాఖ్యలు..
- ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగానికి పిలుపు
- రవాణా రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులకు విధాన నిర్ణేతగా తనకూ బాధ్యత ఉంది
- కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

తుపాన్ల దెబ్బ నుంచి ఏపీని ఆదుకోండి

- కేంద్ర ఆర్థిక సాయం వెంటనే విడుదల చేయండి..
- నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- ఆర్నబ్, మురసు తుపాన్లతో రూ.7 వేల కోట్లకు పైగా నష్టం..
- దెబ్బతిన్న పంటలు, విద్యుత్ వ్యవస్థ, తీర ప్రాంత మౌలిక వసతులు



దిల్లీ

వరుస తుపాన్లతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రానికి తక్షణ ఆర్థిక సాయం అందించి, పునరుద్ధరణ పనులకు సహకరించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. దిల్లీ పర్యటనలో భాగంగా ఆమెతో భేటీ అయిన చంద్రబాబు.. ఆర్నబ్, మురసు తుపాన్ల కారణంగా రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరించారు. ప్రాథమిక అంచనాల ప్రకారమే రెండు తుపాన్లతో రూ.7 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు తెలిపారు. రెండు వరుస తుపాన్లు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని చంద్రబాబు వివరించారు. చేతికందే దశలో ఉన్న పంటలు నీట మునిగి రైతులు నష్టపోయారని తెలిపారు. తీర ప్రాంతాల్లో రహదారులు, ఇతర మౌలిక వసతులు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం నష్టం రూ.7 వేల - మిగతా3లో



కోనసీమ బ్లోఅవుట్‌పై సీఎం సమీక్ష

- ప్రజల భద్రతకు తొలి ప్రాధాన్యం.. గ్యాస్ లీకేజీని తక్షణమే అరికట్టాలి
- ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చంద్రబాబు ఆదేశం
- ఘటనపై పవన్ కల్యాణ్ ఆరా.. సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని సూచన

అమరావతి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చోటుచేసుకున్న బ్లోఅవుట్ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్యాస్ లీకేజీ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పరిసర గ్రామాల ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. లీకేజీని అరికట్టేందుకు ఓఎన్‌జీసీ ప్రత్యేక సాంకేతిక బృందాలతో యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. బ్లోఅవుట్ ఘటన నేపథ్యంలో గ్యాస్ లీకేజీ ప్రాంతానికి - మిగతా3లో

భారత్‌లో భారీ పెట్టుబడులకు

అమెజాన్ సై..

- పునరుత్పాదక రంగంపై ఫోకస్
- భారత్‌లో రూ.58 వేల కోట్ల పైచిలుకు పెట్టుబడి
- కర్ణాటక మధ్యప్రదేశ్ రాజస్థాన్‌లలో నాలుగు భారీ ప్రాజెక్టుల ప్రకటన
- 2 గిగావాట్లకు చేరనున్న అమెజాన్ హరిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం




భారత్-ఆసియాన్ బంధం మరింత బలోపేతం

- ఇండో-పసిఫిక్ భద్రతకు క్వాడ్.. ఆసియాన్‌తో వ్యూహాత్మక బంధం!
- శాంతి, స్థిరత్వం, అభివృద్ధే లక్ష్యంగా భారత్ అడుగులు
- మనీలాలో ప్రధాని మోదీ కీలక ప్రసంగం..
- సముద్ర భద్రత నుంచి సెమీకండక్టర్ల వరకు సహకారం..
- ఆసియాన్ దేశాలకు పలు ప్రతిపాదనలు



గత రెండు తుపాన్లతో పోలిస్తే

అక్వాన్ ప్రభావం ఎక్కువగా ఉండొచ్చు



- ఈ నెల 20న నెల్లూరు నుంచి తుని మధ్య తీరం దాటనున్న అక్వాన్ తుపాను
- తీరం దాటే సమయంలో గంటకు 120 నుంచి 145 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు
- తీర ప్రాంత ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని పవన్ కల్యాణ్ ఆదేశం

అమరావతి

రాష్ట్రంపై మరో ప్రకృతి విపత్తు విరుచుకుపడే ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందస్తు రక్షణ చర్యలను ముమ్మరం చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తుపాను ప్రభావం రానున్న రోజుల్లో రాష్ట్రంపై తీవ్రంగా ఉండనుందన్న హెచ్చరికల నేపథ్యంలో, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా (ఆర్.డబ్ల్యూ.ఎస్) విభాగాల అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఉప - మిగతా3లో



విద్వేషం నుంచి విముక్తి కల్పించి ప్రేమను పంచడమే తన విధి

- రాజీవ్, సోనియాల అనుబంధంపై వ్యాఖ్యలు.. రాహుల్ గాంధీ కౌంటర్
- సోనియా గాంధీ పుస్తకావిష్కరణలో తల్లిదండ్రుల అనుబంధాన్ని గుర్తుచేసుకున్న రాహుల్
- తల్లిదండ్రుల భోజన సమయాల గురించి మాట్లాడిన వ్యాఖ్యలపై విమర్శలు
- విమర్శలకు కౌంటర్‌గా ఎక్స్‌లో శివపార్వతుల శిల్పం ఫొటో పోస్ట్ చేసిన ప్రతిపక్ష నేత

అక్వాన్ తుపాను బీభత్సం

- ఏపీకి అత్యంత భారీ వర్ష సూచన!
- నెల్లూరు--విశాఖ మధ్య తీరం దాటే అవకాశం
- 130 కి.మీ. వేగంతో గాలులు.. అప్రమత్తమైన విపత్తుల నిర్వహణ సంస్థ
- విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా శాఖ ముందస్తు చర్యలు

అమరావతి

బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తుపాను ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల వైపు దూసుకొస్తోంది. దక్షిణ, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఈ తుపాను రానున్న గంటల్లో మరింత బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. బుధవారం ఉదయానికి తీవ్ర తుపానుగా, గురువారం సాయంత్రానికి అతి తీవ్ర తుపానుగా మారవచ్చని హెచ్చరించింది. తుపాను ప్రభావంతో ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్రలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం తుపాను చెన్నైకు సుమారు 590 కిలోమీటర్లు, మచిలీపట్నం, విశాఖపట్నాలకు దాదాపు 650 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్లు సమాచారం. శుక్రవారం మధ్యాహ్నానికి నెల్లూరు-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తీరం దాటే - మిగతా3లో

మోదీ ప్రభుత్వ విధానాలే ద్రవ్యోల్బణానికి కారణం

- నిత్యావసరాల ధరలు భారీగా పెరిగాయి
- నిత్యావసరాల ధరల పెరుగుదలతో సామాన్యులపై భారం..
- ప్రధాని రాజకీయాల్లో బిజీగా ఉన్నారంటూ కాంగ్రెస్ విమర్శ
- ధరల పెరుగుదలతో సామాన్య కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి



నంద్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పదవి మా కుటుంబానికి కేటాయించాలి

టీడీపీ అధిష్ఠానానికి, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి గడ్డం రామకృష్ణారెడ్డి విజ్ఞప్తి



కోవెలకుంట్ల:నవంబర్=17 ప్రజాజ్యోతి కోవెలకుంట్ల: నంద్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పదవిని తమ కుటుంబానికి కేటాయించాలని కోవెలకుంట్ల జడ్పీటీసీ గడ్డం నారాయణమ్మ భర్త, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు గడ్డం రామకృష్ణారెడ్డి పార్టీ అధిష్ఠానానికి, రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం 1982 నుంచి తమ కుటుంబం పార్టీకి అంకితభావంతో పనిచేస్తోందని ఆయన తెలిపారు. పార్టీ అభ్యర్థి ఎవరైనా సరే, వారి గెలుపే లక్ష్యంగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ పార్టీ విజయానికి కృషి చేశామని పేర్కొన్నారు. పదవులు రాకపోయినా, రాజకీయంగా ఎలాంటి ప్రయోజనాలు దక్కకపోయినా పార్టీని వీడకుండా నిబద్ధతతో కొనసాగామని స్పష్టం చేశారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజన అనంతరం కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల, సంజామల, అవుకు మండలాలు బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోకి వచ్చిన నేపథ్యంలో, 2011లో బీసీ జనార్దన్ రెడ్డి బనగానపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తమ కుటుంబానికి రాజకీయంగా ప్రాధాన్యత లభించిందని రామకృష్ణారెడ్డి తెలిపారు.మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆశీస్సులతోనే 2014లో తన సోదరుడు గడ్డం నాగేశ్వరరెడ్డికి కోవెలకుంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి లభించిందని, ప్రస్తుతం తన సతీమణి గడ్డం నారాయణమ్మకు కోవెలకుంట్ల జడ్పీటీసీగా అవకాశం దక్కిందని గుర్తుచేశారు. కోవెలకుంట్ల ప్రాంత ప్రజల్లో తమ కుటుంబం పట్ల సానుకూల అభిప్రాయం ఉందని, పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా చేసిన సేవలను గుర్తించి ఈసారి నంద్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పదవిని గడ్డం నారాయణమ్మకు కేటాయించాలని కోరారు.మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చొరవతో పాటు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులు, యువనాయకుడు నారా లోకేష్ మద్దతు లభిస్తే తమ కుటుంబానికి న్యాయం జరుగుతుందన్న పూర్తి నమ్మకం ఉందని గడ్డం రామకృష్ణారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీ కోసం కష్టపడిన తమ కుటుంబానికి సముచిత గుర్తింపు కల్పించి, గడ్డం నారాయణమ్మకు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పదవి అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీ అధిష్ఠానాన్ని ఆయన మరోసారి విజ్ఞప్తి చేశారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థులకు పోటీలు



చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి 17/11/26 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని చింతకొమ్మదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. శోభారాణి, చింతకొమ్మదిన్నె గ్రంథపాలకుడు పాలగిరి ఇబ్రహీం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆరో, ఏడో తరగతుల విద్యార్థులకు జూనియర్ విభాగంలో పర్యావరణ పరిరక్షణ అంశంపై చిత్రలేఖన పోటీ నిర్వహించారు. ఎనిమిది, తొమ్మిది తరగతుల విద్యార్థులకు సీనియర్ విభాగంలో గ్రంథాలయాలు -- వాటి ఉపయోగాలు అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామాంజనేయరెడ్డి, గంగాధర్, గురవయ్య పాల్గొన్నారు.

రేపు 19న ఆలమూరులో ఎంపీపీ, ఉపాధ్యక్షుల ఎన్నిక.

ఆలమూరు, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రేపు 19వ తేదీ గురువారం కో-ఆప్షన్ సభ్యుని ఎన్నిక, ఎన్నికైన ఎంపీటీసీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంతో పాటు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుల ఎన్నిక నిర్వహించనున్నట్లు ప్రిసైడింగ్ అధికారి డి. లక్ష్మీ ప్రత్యూష తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం, విజయవాడ జారీ చేసిన నోటిఫికేషన్ నం.1750/ఎస్ఈసీ-బి1/2026-1, తేదీ 10.11.2026 మరియు జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వారి ఆదేశాల మేరకు ఈ ఎన్నికల కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ నెల 19వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ నియమించిన ప్రిసైడింగ్ అధికారి డి. లక్ష్మీ ప్రత్యూష ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగనుంది.

వైసీపీ నుంచి టీడీపీలోకి 200 మంది చేరిక



ఎమ్మిగనూరు, నవంబర్ 17 (ప్రజా జ్యోతి):ఎమ్మిగనూరు మండల పరిధిలోని కలుగొట్ల గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు సుమారు 25 కుటుంబాల కు చెందిన 200 మంది ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కలగట్ల గ్రామానికి చెందిన కారం నాగేష్ గౌడ్ ఉపేంద్ర గౌడ్ , టీడీపీ సీనియర్ నాయకుడు కొండన్న గౌడ్ ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కలుగొట్ల గ్రామ సర్పంచ్ స్థానాన్ని కూడా టీడీపీ కైవసం చేసుకుని ఎమ్మెల్యేకు కానుకగా అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. అలాగే టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ ని కలిసి వారికీ శాలువా, పూలమాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి వారికి సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర గౌడ్, ఆది శేషు గౌడ్, చిన్న ఉరుకుందు, నరసప్ప, వీర గోవింద్ గౌడ్, చిన్న నాగేష్, నరసన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

2001 నుంచి రాజకీయ ప్రస్థానంలో మొల్ల చాకర్ వలి

మూడు సార్లు వార్డు సభ్యుడిగా ఎన్నిక.. 2021లో సర్పంచ్‌గా పోటీ.. మరోసారి సర్పంచ్ బరిలోకి సిద్ధం



ప్రజా జ్యోతి -- నందికొట్కూరు గ్రామస్థాయి రాజకీయాల్లో ప్రజలతో మమేకమై, స్థానిక సమస్యలపై అవగాహన పెంచుకుంటూ రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న నాయకుడు మొల్ల చాకర్ వలి. మిడ్తూరు మండలం బైరాపురం గ్రామానికి చెందిన ఆయన 2001లో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, నేటికీ ప్రజా జీవితంలో కొనసాగుతున్నారు. 2001లో తొలిసారిగా వార్డు సభ్యుడిగా ఎన్నికైన మొల్ల చాకర్ వలి, అనంతరం 2006లో మరోసారి వార్డు సభ్యుడిగా ప్రజల మద్దతుతో ఎన్నికయ్యారు. 2013లో మూడోసారి వార్డు సభ్యుడిగా ఎన్నికై గ్రామస్థాయి రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. వరుసగా మూడు పర్యాయాలు వార్డు సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించడం ఆయన రాజకీయ ప్రయాణంలో ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది.

సర్పంచ్ ఎన్నికతో మరో అడుగు

వార్డు సభ్యుడిగా గ్రామ రాజకీయాల్లో అనుభవం సంపాదించిన ఆయన 2021లో బైరాపురం గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో ఓటమి ఎదురైనా రాజకీయాల నుంచి వెనక్కి తగ్గకుండా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.

టీడీపీ నాయకత్వంతో ముందుకు..

ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నాయకులు మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆశీస్సులతో పాటు మిడ్తూరు మండల టీడీపీ అధ్యక్షుడు ఖాతా రమేష్ రెడ్డి సహకారంతో రాజకీయంగా ముందుకు సాగుతున్నారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా, బూత్ కన్వీనర్‌గా పార్టీ సంస్థాగత కార్యక్రమాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ వ్యవస్థలో వివిధ బాధ్యతలు చేపడుతూ వస్తున్న మొల్ల చాకర్ వలి, మరోసారి బైరాపురం గ్రామ సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. గతంలో ఎదురైన ఎన్నికల అనుభవాలు, వార్డు సభ్యుడిగా పనిచేసిన కాలం, పార్టీ పరంగా నిర్వహిస్తున్న బాధ్యతలు ఆయన రాజకీయ ప్రస్థానంలో కీలక అంశాలుగా నిలుస్తున్నాయి. 2001లో ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రయాణం నుంచి నేటి వరకు సాగిన ప్రస్థానం బైరాపురం గ్రామ రాజకీయాల్లో ప్రత్యేకంగా చర్చకు వస్తోంది. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ఆయన ఎలాంటి రాజకీయ వ్యూహంతో ప్రజల ముందుకు వెళ్తారన్నది గ్రామ రాజకీయాల్లో ఆసక్తికర అంశంగా మారింది.

ఎన్నికలవేళ ఓటర్లకు ప్రలోభాలు?..



వరరామచంద్రాపురం,నవంబర్ 17 (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న, పంచాయతీ ఎన్నికలవేళ ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు, సర్పంచ్ అభ్యర్థులు కొత్త ఎత్తులతో వస్తున్నారు. సుదూర ప్రాంతాల్లో బతుకుదెరువు కోసంవెళ్లిన వారికి సొంత గ్రామాలకు రప్పించేందుకు అభ్యర్థులు భారీగా ఆఫర్లు ఇచ్చేస్తున్నారు. ప్రయాణ ఖర్చులు, ఎక్కువ మంది ఉంటే వాహనాల ఏర్పాట్లు చేస్తున్నారు. ఏదిఏమైనా ఈఎన్నికలు,హాట్ టాపిక్ గా మారాయి. పంచాయతీ ఎన్నికలవేళ గ్రామాల్లో కొత్త వాతావరణం సంతరించుకుంది. డబ్బులు ప్రభావం కూడా ఎక్కువే? పంచాయతీ ఎన్నికల్లో గెలుపోటములు నిర్ణయించేది రెండు, మూడు, ఓట్లతేడాతో విజయం సాధించినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు. రెండు, మూడు, ఓట్లు కూడా అవసరమే?

పోరుమామిళ్ల సమగ్రాభివృద్ధికి వైఎస్సార్‌సీపీ సర్పంచ్ అభ్యర్థి షేక్ సునీహకు పట్టం కట్టండి





పోరుమామిళ్ల నవంబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి) పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన శ్రీమతి షేక్ సునీహ గారికి మద్దతుగా, పార్టీ బద్వేల్ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు పట్టణంలో విస్తృత స్థాయి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలతో ప్రారంభం ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు, నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు మరియు అభ్యర్థి షేక్ సునీహ గారు పార్టీ శ్రేణులతో కలిసి పోరుమామిళ్ల పట్టణంలోని ప్రసిద్ధ హుస్సేన్ పీరా దర్గాను సందర్శించారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రజల ఆశీస్సులు కోరారు. అనంతరం పట్టణంలోని 1, 2, మరియు 3వ వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రతి గడపకూ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు ఈ సందర్భంగా నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు షేక్ అన్వర్ భాష (అల్లా) గారి కుమార్తె అయిన శ్రీమతి షేక్ సునీహ గారిని అత్యధిక మెజార్టీతో సర్పంచ్‌గా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. “పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు, పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం మరియు పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు మా పార్టీ కట్టుబడి ఉంది. ప్రజా సేవకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే సునీహ గారిని ఆశీర్వదించాలి” అని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో పోరుమామిళ్ల పట్టణ వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి తమ సంఘీభావాన్ని తెలిపారు.

ఇంటింటి ప్రచారంలో ప్రచారంలో ముదిరెడ్డి దినేష్ కుమార్ రెడ్డి

ప్రజా జ్యోతి చెన్నూరు నవంబర్ 17 చెన్నూరు మేజర్ పంచాయతీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న సర్పంచ్ అభ్యర్థి యువకుడు విద్యావంతుడు. ముదిరెడ్డి దినేష్ కుమార్ రెడ్డి ప్రచారంలో ముందున్నారు, చెన్నూరు గ్రామంలోని బుడ్డాయి పల్లె, ఓ ఆర్ ఆర్ కాలనీ, బెస్త కాలనీ, సరస్వతి నగర్, శ్రీరామ్ నగర్, కొత్త రోడ్డు, చెన్నూరు భవాని నగర్ చెన్నూరు లోని అన్ని వీధులు లో ముమ్మర ప్రచారం చేస్తూ పెద్దలను పిల్లలను, మహిళలను, వృద్ధులను కలిసి తమకు ఓటు వేయాలని కోరుతున్నాడు వయసులో చిన్నవాడైనా ప్రచారంలో అందరికన్నా ముందుండి అందర్నీ ఆకట్టుకుంటున్నాడు రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన, ఉన్నత చదువులు చదివి ముదిరెడ్డి దినేష్ కుమార్ రెడ్డి ప్రచారంలో ప్రచారంలో తనదైన శైలితో యువకులను ఆకట్టుకుంటున్నాడు ఈ ప్రచారంలో వారి వెంట మాజీ ఎంపీపీ శివరాం రెడ్డి, దినేష్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి ఎన్ భాస్కర్ రెడ్డి, చీర సురేష్ యాదవ్, ఆర్ వి ఎస్ ఆర్(ఆర్ వెంకట సుబ్బారెడ్డి) గుమ్మల్ల మధుసూదన్ రెడ్డి, మిట్ట కేశవరెడ్డి , ఉమామహేశ్వర్ రెడ్డి, మిట్ట మాధవరెడ్డి, నిత్య పూజయా, రాజగోపాల్ రెడ్డి, , ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు, రామనపల్లెలో ప్రచారం దూసుకెళుతున్న మడక వెంకటసుబ్బయ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో రాంపల్లి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు మడక వెంకట సుబ్బయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ ఇ సి సభ్యులు మాసిమ బాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి తమ ఒక ఓటు వేయాలని ప్రజలను



కూర్చున్నారు ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

తుపాన్ల దెబ్బ నుంచి ఏపీని ఆదుకోండి



-మొదటిపేజీ తరువాయి

కోట్లకు మించిందని కేంద్ర మంత్రికి వివరించారు.

విద్యుత్ వ్యవస్థకు తీవ్ర నష్టం

తుపాన్ల ప్రభావంతో విద్యుత్ సరఫరా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని చంద్రబాబు తెలిపారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక వసతులు దెబ్బతినడంతో పునరుద్ధరణ పనులు చేపట్టాల్సి వచ్చిందని వివరించారు. ప్రజలకు ఇబ్బందులు తగ్గించేందుకు, దెబ్బతిన్న వ్యవస్థలను తిరిగి అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్ర సహకారం అవసరమని కోరారు.

కేంద్ర బృందాలు పరిశీలించాయి

తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు రాష్ట్రంలో పర్యటించి వివరాలు సేకరించాయని చంద్రబాబు తెలిపారు. ఆ బృందాల పరిశీలన అనంతరం వీలైనంత త్వరగా ఆర్థిక సాయం విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. నిధులు అందితే బాధితులకు సహాయం అందించడంతో పాటు దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయవచ్చని పేర్కొన్నారు.

రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు నిధులు

రాష్ట్రంలోని ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకూ కేంద్రం సహకరించాలని సీఎం కోరారు. రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. పండ్ల తోటలు, ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహం కల్పించడం ద్వారా రైతులకు ఆదాయ అవకాశాలు పెంచే ప్రణాళికలను వివరించారు.

విశాఖ ఎకనమిక్ రీజియన్‌కు ప్రోత్సాహం

విశాఖ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధికి మరింత సహకారం అందించాలని చంద్రబాబు కోరారు. విశాఖలో ఇటీవల నిర్వహించిన భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పారిశ్రామిక అవకాశాలను నిర్మలా సీతారామన్‌కు వివరించారు. ఈ పెట్టుబడులు కార్యరూపం దాల్చేందుకు అవసరమైన మౌలిక వసతులు, కేంద్ర సహకారం కీలకమని తెలిపారు.

గ్రామీణ మౌలిక వసతులకు నిధులు

గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, సాగునీటి సదుపాయాల మెరుగుదల, డ్రిప్ ఇరిగేషన్ విస్తరణకు నిధులు కేటాయించాలని కోరారు. ఎల్‌నినో పరిస్థితుల కారణంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను కూడా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు మద్దతు కల్పించేందుకు ప్రత్యేక ఆర్థిక సహాయం అవసరమని వివరించారు.

మూడు ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికలపై వివరణ

విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ప్రాంతాల వారీగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన అభివృద్ధి ప్రణాళికలను చంద్రబాబు వివరించారు. ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు, పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధికి చేపడుతున్న చర్యలను ప్రస్తావించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కేంద్రం నుంచి ఆర్థిక, విధానపరమైన సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తుపాను నష్టాల నుంచి రాష్ట్రాన్ని కోలుకునేలా చేయడంతో పాటు దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలకు కేంద్రం నుంచి అవసరమైన సహకారం పొందడమే ఈ భేటీ ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.

కోనసీమ బ్లోఅవుట్‌పై సీఎం సమీక్ష

-మొదటిపేజీ తరువాయి

కిలోమీటరు పరిధిలో ఉన్న నివాస ప్రాంతాల ప్రజలను ఇప్పటికే ఖాళీ చేయించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటివరకు మంటలు చెలరేగలేదని, గ్యాస్ బావి ముఖద్వారం పటిష్ఠంగానే ఉందని ఓఎన్‌జీసీ అధికారులు వెల్లడించారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ లీకేజీని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.


ఓఎన్‌జీసీ ఉన్నతాధికారులతో సమీక్ష

ఇటీవలి కాలంలో ఇలాంటి బ్లోఅవుట్ ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్న నేపథ్యంలో భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చంద్రబాబు సూచించారు. ఓఎన్‌జీసీ ఛైర్మన్‌తో పాటు ఉన్నతాధికారులతో మాట్లాడి భద్రతా ప్రమాణాలను సమీక్షించాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

ఘటనపై పవన్ కల్యాణ్ ఆరా

కోనసీమ జిల్లాలో గ్యాస్ లీకేజీ ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా స్పందించారు. ఘటన తీవ్రత, పరిసర గ్రామాల ప్రజల భద్రత, సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో పెద్ద శబ్దంతో ఒక్కసారిగా గ్యాస్ వెలువడినట్లు కలెక్టర్ వివరించారు. ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. వరుసగా చోటుచేసుకుంటున్న బ్లోఅవుట్ ఘటనల నేపథ్యంలో సంబంధిత ప్రాంతాల్లో భద్రతా తనిఖీలు, సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

గత రెండు తుపాన్లతో పోలిస్తే అక్వాన్ ప్రభావం ఎక్కువగా ఉండొచ్చు



-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. వాతావరణ శాఖ తాజా నివేదికల ప్రకారం, అక్వాన్ తుపాను ఈ నెల 20వ తేదీన నెల్లూరు – తుని మధ్య తీరం దాటే అవకాశం ఉంది. ఆ సమయంలో తీరం వెంబడి గంటకు 120 నుంచి 145 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. తుపాను ప్రభావంతో నవంబర్ 19, 20 తేదీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు సంభవించే అవకాశముందని తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, గత నెల రోజుల వ్యవధిలో అర్నబ్, మురసు తుపాన్లు రాష్ట్రాన్ని తాకాయని, అయితే వాటితో పోలిస్తే అక్వాన్ తీవ్రత చాలా ఎక్కువగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు తుపాన్ల సమయంలో ప్రభుత్వం తీసుకున్న పటిష్ఠమైన చర్యల వల్ల ప్రాణనష్టం జరగలేదని, ఇదే స్ఫూర్తితో అక్వాన్ తుపానును ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వరి పంట చేతికి వచ్చే కీలక సమయంలో ఈ తుపాను రావడం దురదృష్టకరమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రైతుల పంట నష్టాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించేందుకు పంచాయతీరాజ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో సహకరించాలని, కోతకు వచ్చిన పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రైతులకు అండగా ఉండాలని సూచించారు.

గత తుపాన్ల ధాటికి రాష్ట్రంలో దాదాపు 520 కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులు దెబ్బతిన్నాయని, ప్రస్తుతం అక్వాన్ వల్ల రోడ్లపై చెట్లు విరిగిపడినా లేదా ఇతర నష్టాలు జరిగినా యుద్ధప్రాతిపదికన రాకపోకలను పునరుద్ధరించాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టేలా ఆ శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు.

మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వేటకు వెళ్లకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని, సామాన్య ప్రజలు కూడా బీచ్‌ల వైపు వెళ్లకుండా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఇటీవల తుపాను గాలుల్లో చిక్కుకుని తమిళనాడు మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటనను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ప్రజల ప్రాణరక్షణకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ తుపాను ప్రభావం పూర్తిగా తగ్గేంత వరకు అధికారులంతా గ్రామాల్లోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షించాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు.

స్వర్ణ గ్రామ, వార్డు కో-ఆర్డినేటర్లకు 23 శాతం జీతాల పెంపు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు విభాగాల్లో పనిచేస్తున్న కో-ఆర్డినేటర్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ డిమాండ్‌పై సానుకూలంగా స్పందిస్తూ వారి జీతాలను 23 శాతం పెంచింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. తాజా నిర్ణయంతో జిల్లా, అసిస్టెంట్ జిల్లా, టౌన్ కో-ఆర్డినేటర్లకు నెలవారీ వేతనాలు పెరగనున్నాయి.

ఎవరికి ఎంత పెరిగిందంటే?

ప్రభుత్వ నిర్ణయం ప్రకారం వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న కో-ఆర్డినేటర్ల వేతనాలు ఇలా పెరగనున్నాయి.

2020 నుంచి వేతన సవరణ కోసం ఎదురుచూపులు

స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు విభాగాల్లో పనిచేస్తున్న ఈ కో-ఆర్డినేటర్లు 2020లో కాంట్రాక్టు పద్ధతిలో విధుల్లో చేరారు. అప్పటి నుంచి తమ వేతనాలను సవరించాలని కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు పెంపు జరగలేదు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా జీతాలు పెంచాలని ఉద్యోగులు పలుమార్లు విజ్ఞప్తి చేశారు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వారి సుదీర్ఘ నిరీక్షణకు తెరపడినట్లయింది.

ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర

గ్రామ, వార్డు స్థాయిలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా పర్యవేక్షించడం కో-ఆర్డినేటర్ల ప్రధాన బాధ్యతల్లో ఒకటి. ప్రజా సేవల అమలు తీరును పరిశీలించడం, సచివాలయాల పనితీరును సమన్వయం చేయడం, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం వంటి విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వానికి, క్షేత్రస్థాయి సిబ్బందికి మధ్య సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

ఉద్యోగులకు ఆర్థికంగా ఊరట

చాలాకాలంగా వేతన పెంపు కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు తాజా నిర్ణయం ఆర్థికంగా కొంత వెసులుబాటు కల్పించనుంది. జిల్లా కో-ఆర్డినేటర్లకు నెలకు రూ.8,280, అసిస్టెంట్ జిల్లా, టౌన్ కో-ఆర్డినేటర్లకు రూ.6,210 చొప్పున అదనపు వేతనం లభించనుంది. ప్రభుత్వ ఉత్తర్వుల అమలుతో పెరిగిన వేతనాలు అందనున్నాయి

అక్వాన్ తుపాను బీభత్సం..



-మొదటిపేజీ తరువాయి

సమయంలో గంటకు 130 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి.

కోస్తాకు అత్యంత భారీ వర్ష సూచన

తుపాను ప్రభావంతో గురు, శుక్రవారాల్లో కోస్తా జిల్లాల్లో పలుచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడవచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. బుధవారం సాయంత్రం నుంచి తీర ప్రాంతాల్లో గాలుల తీవ్రత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే పరిస్థితులు ఉండవచ్చని, గరిష్ఠంగా 145 కిలోమీటర్ల వేగాన్ని అందుకోవచ్చని హెచ్చరించింది.

మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటికే సముద్రంలో ఉన్నవారు వెంటనే తీరానికి చేరుకోవాలని సూచించారు.

ప్రజలకు విపత్తుల నిర్వహణ సంస్థ సూచనలు

తుపాను నేపథ్యంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. విలువైన పత్రాలను వాటర్‌ప్రూఫ్ కవర్లలో భద్రపరచుకోవాలని, కనీసం వారం రోజులకు సరిపడా ఆహార పదార్థాలు, తాగునీటిని సిద్ధం చేసుకోవాలని తెలిపింది. తుపాను సమయంలో అవసరాన్ని బట్టి విద్యుత్ మెయిన్ స్విచ్‌ను ఆఫ్ చేయాలని, తలుపులు, కిటికీలను గట్టిగా మూసి ఉంచాలని సూచించింది.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికారుల సూచనల మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని కోరింది. చెట్లు, హోర్డింగ్‌లు, విద్యుత్ స్తంభాల కింద నిలబడవద్దని హెచ్చరించింది. సామాజిక మాధ్యమాల్లో వచ్చే నిర్ధారణలేని సమాచారాన్ని నమ్మవద్దని, అధికారిక ప్రకటనలను మాత్రమే అనుసరించాలని సూచించింది.

అత్యవసర సహాయం కోసం: మనమిత్ర -- 95523 00009, అత్యవసర నంబర్లు -- 112, 1070, 18004250101.

విద్యుత్ శాఖ అప్రమత్తం

అక్వాన్ తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు రాష్ట్ర విద్యుత్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ నెల 19, 20 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో కలిసి పరిస్థితిని సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. గతంలో అర్నబ్, మురసు తుపాన్ల సమయంలో ఎదురైన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

మరమ్మతు బృందాలు సిద్ధంగా ఉండాలి

విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని గొట్టిపాటి రవికుమార్ అధికారులకు సూచించారు. ఎక్కడైనా విద్యుత్ సరఫరా నిలిచిపోతే వెంటనే పునరుద్ధరించేలా సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అత్యవసర మరమ్మతుల కోసం వాహనాలు, పరికరాలను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. తుపాను తీవ్రతను బట్టి సహాయక చర్యలు చేపట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సిద్ధమవుతున్నారు.

ఇంజినీరింగ్ కనీస ఫీజు రూ.47 వేలకు పెంపు

రూ.40 వేల నుంచి రూ.47 వేలకు సవరణ..

మంత్రి నారా లోకేశ్‌కు అపెక్మా కృతజ్ఞతలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల కనీస వార్షిక ఫీజును రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. ఇప్పటివరకు రూ.40 వేలుగా ఉన్న కనీస ఫీజును రూ.47 వేలకు సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ తాత్కాలిక ఫీజు పెంపు నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాల సంఘం (అపెక్మా) స్వాగతించింది. కళాశాలల ఆర్థిక పరిస్థితులు, నిర్వహణ అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఫీజును సవరించినందుకు కూటమి ప్రభుత్వానికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపింది.

కొత్త ఫీజుల ఖరారుకు కసరత్తు

2026--29 కొత్త బ్లాక్ పీరియడ్‌కు సంబంధించి ఇంజినీరింగ్ కళాశాలల పూర్తి ఫీజుల వివరాలను రానున్న రెండు నెలల్లో ప్రభుత్వం ఖరారు చేయనుందని అపెక్మా వెల్లడించింది. ప్రస్తుతం ప్రకటించిన పెంపు తాత్కాలికమని, తదుపరి ఫీజుల నిర్ణయంపై ప్రభుత్వం త్వరలో స్పష్టత ఇవ్వనుందని పేర్కొంది.

రూ.5 వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ విడుదల

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులపైనా అపెక్మా వివరాలు వెల్లడించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు సుమారు రూ.5 వేల కోట్ల మేర బకాయిలను విడుదల చేసిందని తెలిపింది. ప్రస్తుతం ప్రతినెలా రూ.200 కోట్ల నుంచి రూ.250 కోట్ల వరకు నిధులు విడుదలవుతున్నాయని పేర్కొంది. ఈ మొత్తాన్ని నెలకు రూ.400 కోట్లకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడించింది.

మిగిలిన రూ.800 కోట్లు త్వరలో విడుదల

2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించి రూ.1,800 కోట్లకు ప్రొసీడింగ్స్ జారీ కాగా, ఇప్పటికే రూ.1,000 కోట్లు విడుదలయ్యాయని సంఘం తెలిపింది. మిగిలిన రూ.800 కోట్లను రానున్న రెండు మూడు నెలల్లో విడుదల చేసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన కనీసం 50 శాతం రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించింది.

విద్యార్థుల ఖాతాల్లోనే ఎంటీఎఫ్?

మెయింటెనెన్స్ ట్యూషన్ ఫీజు (ఎంటీఎఫ్) నిధులను నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేసే అంశంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని అపెక్మా వివరించింది. ఈ విధానంపై స్పష్టత వస్తే విద్యార్థులకు నిధుల పంపిణీ ప్రక్రియలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది.

సర్టిఫికెట్లు నిలిపివేయొద్దు

మరోవైపు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలకు అపెక్మా పలు సూచనలు చేసింది. కోర్సు పూర్తి చేసిన చివరి సంవత్సరం విద్యార్థుల సర్టిఫికెట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయవద్దని స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రొసీడింగ్స్ జారీ అయినప్పటికీ సర్టిఫికెట్లు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు నేరుగా సంఘాన్ని సంప్రదించవచ్చని తెలిపింది.

హాస్టల్, రవాణా ఫీజుల పేరుతో అడ్మిషన్లు నిరాకరించొద్దు

హాస్టల్ లేదా రవాణా ఫీజుల పేరుతో విద్యార్థులకు ప్రవేశాలు నిరాకరించవద్దని కళాశాలలకు సూచించింది. ప్రభుత్వం నిర్దేశించిన కనీస ఫీజుతోనే అడ్మిషన్లు కల్పించాలని స్పష్టం చేసింది. అడ్మిషన్లలో జాప్యం లేదా హాజరు నమోదు సమస్యల కారణంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అర్హత కోల్పోయిన విద్యార్థుల వివరాలను పరిశీలించి, అవసరమైన సవరణలు చేసి అర్హతను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాలకు సూచించింది.

ప్రజాజ్యోతిన్యూస్ పాచిపెంట పాచిపెంట మండలం తెలుగుదేశం పార్టీ సమావేశంలో పాల్గొని రాబోయే పంచాయతీ ఎన్నికలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన మంత్రి సంధ్యారాణి



25 ఏళ్ల తర్వాత పాచిపెంట మండలంలో ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో రెండింటిలోనూ ఘన విజయం సాధించడం ఎంతో సంతోషంగా ఉంది. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పసుపు జెండాను రెపరెపలాడించి విజయాన్ని అందించిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు. కార్యకర్తే పార్టీకి బలం.. కార్యకర్తే పార్టీకి వెన్నెముక. ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించడం మా బాధ్యత. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో పాచిపెంట మండలంలోని 100% స్ట్రైక్ రేట్ తో 29 పంచాయతీల్లోనూ విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలి. గత విజయమే మనకు స్ఫూర్తి.. రాబోయే విజయం మన సమష్టి కృషికి నిదర్శనం 29 పంచాయతీల నుంచి వచ్చిన నాయకులు మరియు కార్యకర్తలతో విడివిడిగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్న మంత్రి

నాగలదిన్నె వైసీపీ నుంచి టీడీపీలోకి 100 మంది చేరిక



నందవరం,నవంబర్ 17 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు సుమారు గా 20 కుటుంబాల కు చెందిన100 మంది ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నాగలదిన్నె గ్రామానికి చెందిన, డి కాసిం, స్వామి, గణేష్, చాంద్, రాజు, ఎర్రన్న, కాశీనాథ్, టీడీపీ సీనియర బోటి వీరేష్ ఆధ్వర్యంలో వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము పార్టీలో చేరినట్లు తెలిపారు. రాబోయే సర్పంచ్ ఎలక్షన్లో నాగులదిన్నె గ్రామ సర్పంచ్ స్థానాన్ని కూడా టీడీపీ కైవసం చేసుకుని ఎమ్మెల్యేకు కానుకగా అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. అలాగే టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ ని కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి వారికి సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సుధీర్, రవి గౌడ్, జబ్బర్, డాక్టర్ ఈరన్న, ఉరుకుందు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవలో ముందుంటా.. అభివృద్ధికి కృషి చేస్తా!

4వ వార్డు సభ్యునిగా గెలిపించి నిరంతర ప్రజాసేవకు అవకాశం కల్పించండి:

----- ఎస్. తాహెర్



హోళగుంద, నవంబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్: ప్రజాసేవే లక్ష్యంగా గత ఐదేళ్లుగా నిరంతరం, నిస్వార్థంగా ప్రజలకు సేవలందిస్తున్న తనను 4వ వార్డు సభ్యునిగా గెలిపించి మరింత ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని వార్డు అభ్యర్థి ఎస్. తాహెర్ ప్రజలను కోరారు.గత ఐదేళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయడంతో పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలిచామని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలోనూ ప్రజలకు అవసరమైన సహకారం అందిస్తూ సేవలందించామని గుర్తు చేశారు.ముఖ్యంగా 4వ వార్డులో తాగునీటి సరఫరా,విద్యుత్ అంతరాయాలు, పారిశుధ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.పదవులు, రాజకీయాల కంటే ప్రజాసేవకే ప్రాధాన్యత ఇస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ప్రజలకు అందించిన సేవలను గుర్తించి, రానున్న ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని 4వ వార్డు ప్రజలను విజ్ఞప్తి చేశారు.

పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు.



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి) పోరాటాల ద్వారా మాత్రమే విద్యారంగ, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కడపలోని యుటిఎఫ్ భవన్ లో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాటాలు లేకుండా ఉద్యోగ, ఉపాధ్యాయుల ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వాలు ఏవైనా, పాలకులు ఎవరైనా ఉద్యోగ, ఉపాధ్యాయుల విషయంలో వారి విధానాలు మారటం లేదన్నారు. ఎన్నికలకు ముందు ఒకరకంగా, ఎన్నికల తర్వాత మరో రకంగా వ్యవహరించడం పరిపాటిగా మారిందన్నారు. పాలకవర్గాల విధానాల ఫలితంగా ప్రభుత్వ విద్యా రంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నదన్నారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని ఉపాధ్యాయ సంఘాలు ఎంత ఘోషిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. నిరంతరం బోధ నేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తూ విద్యా బోధనకు ఆటంకం కలగజేస్తున్నారన్నారు. తత్ఫలితంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు 12వ పిఆర్సీ సాధనలో యుటిఎఫ్ పాత్ర గణనీయమైనదన్నారు. పిఆర్సీ కమిషన్ ఏర్పాటుతోపాటు రెండు డీఏలను సాధించడంలోనూ యుటిఎఫ్ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. పిఆర్సీ అమలయ్యే వరకు మధ్యంతర భృతి చెల్లించాలని ప్రభుత్వానికి పలుసార్లు ప్రాతినిధ్యం చేయడంతో పాటు పలు పోరాట కార్యక్రమాలను కూడా నిర్వహించామన్నారు. త్వరలోనే మధ్యంతర భృతిని సాధించేందుకు యుటిఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిల సాధన కోసం రణభేరి పేరుతో పోరాట కార్యక్రమాలను చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు మెమో 57ను అమలు చేయించి, పాత పెన్షన్ విధానాన్ని సాధించడంలో యుటిఎఫ్ ప్రత్యేక కృషిని చేసిందన్నారు. భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ అమలు కోసం యుటిఎఫ్ పోరాటాన్ని కొనసాగిస్తుందని వారు పేర్కొన్నారు. టెట్ పరీక్ష పై ఉపాధ్యాయులలో నెలకొన్న ఆందోళనను తొలగించేందుకు టెట్ పై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడంతోపాటు, ఒకవైపు టెట్ పరీక్షను రద్దు చేయాలని పోరాటాలు చేస్తూనే మరోవైపు ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచిందన్నారు. తత్ఫలితంగానే స్పెషల్ టెట్ ద్వారా ఉపాధ్యాయులలో ఆందోళనను తొలగించామన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం యుటిఎఫ్ నిరంతరం రాజీలేని పోరాటాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతుందన్నారు. పోరాటాల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయులు గుర్తెరగాలన్నారు. బోధ నేతర కార్యక్రమాలనుండి ఉపాధ్యాయులకు మినహాయింపు నిచ్చి కేవలం బోధనకే పరిమితం చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, పి.వెంకటసుబ్బయ్య, కె.చెన్నయ్య, ఎ.డి.దేవ దత్తం, కె.మురళీకృష్ణ, జి.గోపీనాథ్, ఎన్.కంబగిరి, సి.వి.రమణమూర్తి, కె.సుధాకర్, డి.సుబ్బారావు, జె.వి.సుబ్బా రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణా రెడ్డి, బి.ప్రసన్న లక్ష్మి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎన్.పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు మండలంలో ఆరు గ్రూపులుగా గ్రామ పంచాయతీల విభజన!ఈ నెల 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ

ఆరు గ్రామాల్లో ప్రధాన కేంద్రాల ఏర్పాటు.

ఆలమూరు, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):రాష్ట్రంలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆలమూరు మండలంలో ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 29వ తేదీన ఆలమూరు మండలంలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు కొనసాగనుంది.నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ అభ్యర్థులకు సులభతరంగా ఉండేలా ఆలమూరు మండల పరిధిలోని గ్రామ పంచాయతీలను ఆరు గ్రూపులుగా విభజించి, ఆయా గ్రూపులకు ప్రధాన నామినేషన్ కేంద్రాలను ప్రతిపాదించారు. ఎన్నికల సంఘం నిబంధనలు, అధికారికంగా నిర్ణయించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సంబంధిత కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణ చేపట్టనున్నారు.



ఆరు గ్రూపులు -- నామినేషన్ కేంద్రాల వివరాలు:

1వ గ్రూప్: మడికి, చెముడులంక, బడుగువానిలంక గ్రామ పంచాయతీలు. నామినేషన్ కేంద్రం: మడికి గ్రామ పంచాయతీ కార్యాలయం.

2వ గ్రూప్: చొప్పెల్ల, మూలస్థాన అగ్రహారం, నవాబుపేట గ్రామ పంచాయతీలు. నామినేషన్ కేంద్రం: చొప్పెల్ల గ్రామ పంచాయతీ కార్యాలయం.

3వ గ్రూప్: ఆలమూరు, జొన్నాడ గ్రామ పంచాయతీలు. నామినేషన్ కేంద్రం: ఆలమూరు గ్రామ పంచాయతీ కార్యాలయం.

4వ గ్రూప్: పెదపళ్ల, కలవచర్ల, పెనికేరు గ్రామ పంచాయతీలు. నామినేషన్ కేంద్రం: పెదపళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయం.

5వ గ్రూప్: చింతలూరు, సూర్యారావుపేట, పినపళ్ల, సంధిపూడి గ్రామ పంచాయతీలు. నామినేషన్ కేంద్రం: చింతలూరు గ్రామ పంచాయతీ కార్యాలయం.

6వ గ్రూప్: నర్సిపూడి, మోదుకూరు, గుమ్మిలేరు గ్రామ పంచాయతీలు. నామినేషన్ కేంద్రం: నర్సిపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం.

అభ్యర్థులు గమనించాల్సిన అంశాలు:

ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు సంబంధిత నామినేషన్ కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూచించిన విధంగా నిర్ణీత నమూనాలో నామినేషన్ పత్రాలను సమర్పించాలి. నామినేషన్ దాఖలు చేసే సమయంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన అర్హతలు, నిబంధనలు, అవసరమైన ధ్రువపత్రాలు, డిపాజిట్ తదితర అంశాలను పాటించాలి. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలు ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడతాయి.ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా వ్యవహరించకుండా అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు.

రైతులు రసాయన కెమికల్ మందులు వాడకం తగ్గించాలి.

ఎఓ జిలాన్ బాషా



హోలహర్వి మండలం, నవంబర్ 17, ప్రజాజ్యోతి న్యూస్ :- హోలహర్వి రైతు సేవా కేంద్రంలో కపాస్ కాంతి పథకం కింద 100% రాయితీపై వేపనూనె, లింగాకర్షణ బుట్టలు, ట్రైకోడెర్మా విరిడి, సూడోమోనాస్, పురుగు మందులను రైతులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి జిలాన్ బాషా మాట్లాడుతూ, రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పత్తి పంటలో తెగుళ్లు, పురుగులను సమర్థవంతంగా నివారించుకోవాలని సూచించారు. రసాయన కెమికల్ మందులు వాడకం తగ్గించి, జీవ నియంత్రణ పద్ధతులు పాటించడం వల్ల పంట దిగుబడి పెరగడంతో పాటు ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీఏఏ అశోక్, ఏఇఓ శ్రీకాంత్ మరియు రైతులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి!..

మినీగురుకుల ఉపాధ్యాయులకు సూచనలు!..

విద్యార్థినీలకు ఏచిన్న సమస్య వచ్చినా వెంటనే సమాచారం ఇవ్వండి!..

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్!..



వరరామచంద్రాపురం, నవంబర్ 17 (ప్రజాజ్యోతి ప్రతినిధి) అంటు వ్యాధులు, ప్రబలకుండా, నివారించేందుకు వ్యక్తిగత పరిశుభ్రత, క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం ద్వారా వ్యాధినివారణ అడ్డు కోవచ్చునని రేఖపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, సూచించారు. మంగళవారం, రేఖపల్లి, పి.హెచ్. సి, పరిధిలోని మినీగురుకులం హాస్టల్ ను సందర్శించారు. ఈసందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, మాట్లాడుతూ అంటూ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. జ్వరం, ఇతరత్ర ఆనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి అవసరమైన రక్తం పరీక్షలు చేశామని, వైద్య చికిత్సలతో పాటు, ఆరోగ్య సలహాలు సూచనలు చేశామని చెప్పారు.ఎ ంతశాల ప్రాంగణం మొత్తం పరిశీలించారు. వంటగది, ఆహార నిల్వలు, పాత్రలు శుభ్రం చేసే ప్రదేశం, ఆర్.ఓ, త్రాగునీరు ప్లాంట్,హాస్టల్ పరిసరాలను తనిఖీ చేశామని తెలిపారు. పరిశుభ్రత, ఆహారభద్రత, సురక్షితమైన త్రాగు నీరు, పారిశుద్ధ్య పరిస్థితులు పరిశీలన చేశామని, కావాల్సిన సూచనలు వివరించామన్నారు. ధోమతెరలు పంపిణీ చేస్తామని చెప్పారు. వాటిని ఏలా ఉపయోగించాలో వివరించామన్నారు. విద్యార్థినీలకు, ఆర్. డి.టి, పరీక్షలు చేశామని, పేర్కొన్నారు (వైద్యపరీక్షలు) అవసరమైన వారికి మందులు పంపిణీ చేశామని సూచించారు.

అతనో రాజకీయ అపరచానిక్యుడు

...శత్రువులను సైతం ఏకతాటిపైకి ...కన్వీనర్ అంటే వీడే రా అంటున్న మండల ప్రజలు

చెన్నూరు.. కొందరికి వయసుతో పాటు అనుభవము తెలివితేటలు అధికంగా ఉంటాయి. అలాంటి వారు చాలా తక్కువ మంది ఉంటారు. ఇప్పుడు ఈ విషయం ఎందుకంటే పల్లె రాజకీయం తో ఎక్కడ చూసినా రాజకీయ చర్చ నడుస్తోంది. ఏ అభ్యర్థి గెలుస్తాడో ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి అన్న చర్చ జరుగుతుంది. ఇలాంటి సందర్భంలో మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన చెన్నూరు మీదె అందరి దృష్టి ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక్కొక్కరు ఒక్కో విధంగా ఉంటూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్న సమయంలో పల్లె పోరు మొదలైంది. ఇలాంటి సందర్భంలో శత్రువులను సైతం ఏకతాటిపైకి తెచ్చి పార్టీ నియమించిన వ్యక్తిని గెలుపు గుర్రాలెక్కించేందుకు అందరిని ఒకే దారిలో నడిపిస్తూ విజయం కోసం ఆరాటపడుతున్న ఆపరచానిక్యుడు రాజకీయ దురంధరుడు ను కన్వీనర్ అంటే వీడే రా అంటూ చెన్నూరు గ్రామ ప్రజలు మెచ్చుకుంటున్నారు. పార్టీ ఆదేశిస్తే ఎవరైనా సరే వారి విజయం కోసం కృషి చేస్తానని అందర్నీ కలుపుకొని పార్టీ కోసం పని చేయడమే నా అలవాటు అంటూ ఆ వ్యక్తి



చెప్పుకుంటున్నాడంటూన్నారు. పార్టీ కోసం పని చేయడమే నా అలవాటు అని, ఇప్పుడు మండల వ్యాప్తంగా తెలిసింది, ఏది ఏమైనా పార్టీ కోసం పని చేసేవారు, ఇలాంటి రాజకీయ అనుబవం ఉండే నేత దొరకడం పార్టీకి చాలా అదృష్టమని కొందరు సీనియర్ నాయకులు చెప్పుకుంటున్నారు.

జడ్పీ వైస్ చైర్మన్ పీఠం ఎవరికీ?..

విలీన మండలాలకు, ఈ పదవి ఎండమావేనా?..

కూటమి ప్రభుత్వం ధర్మం పాటిస్తుందా?..

సమతుల్యతకు పెద్దపీట వేస్తారా?..





వరరామచంద్రాపురం, నవంబర్ 17 (ప్రజాజ్యోతి ప్రతినిధి) విలీన మండలాల్లో కూటమి, భారతీయ జనతా పార్టీ, (బి.జె.పీ) జడ్పీ.టి.సి, గెలిచి విజయం సాధించినా? జడ్పీ వైస్ ఛైర్మన్, విలీన మండలాలకు ఎండమావేనా అనే ప్రశ్న ఉత్పన్నం మౌతుంది. ఈక్వేషన్స్ చూసినా జడ్పీ చైర్మన్, వైస్ ఛైర్మన్, ఒకే వర్గానికి ఏలా? ఇస్తారనే ప్రశ్న తెరపైకి వస్తుంది.విలీన మండలాలు అంటే ఇంతచులకన భావం ఎందుకు?విలీన మండలాల్లో కూటమిపార్టీ గట్టిపునాదులు వేసుకోవాలన్నా వై.కా.పా, పార్టీని గట్టిగా ఎదుర్కోవాలన్నా ఈ ప్రాంతంలో విలీన మండలాల్లో వైస్ ఛైర్మన్ పదని ఈ ప్రాంతంలో గెలిచిన కూటమి (భారతీయ జనతా పార్టీ) అభ్యర్థికి ఇవ్వాల్సిందేనని ప్రజలు గట్టిగా పట్టుబడుతున్నారు. జడ్పీ. చైర్మన్, వైస్ ఛైర్మన్ రెండు పదవులు ఒకే వర్గానికి ఇవ్వడం ఎంత వరకు సమంజసం అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వై.ఎస్. ఆర్, కాంగ్రెస్ పార్టీ, గట్టి బలంగా ఉంది, దాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు, వైస్ ఛైర్మన్ తప్పకుండా అవసరమనే వాదన వినిపిస్తోంది.రాబోవు ఏ ఎన్నికైనా ఎదుర్కొనే సత్తాకలిగిన నాయకులు ఉండటం కూడా ఖచ్చితంగా సమంజసమే అనే వాదనలు వినిపిస్తున్నాయి. కమ్యూనిస్టుల కంచుకోటలో భవిష్యత్ కార్యాచరణలకు కూడా ఖచ్చితంగా,జడ్పీ వైస్ చైర్మన్ ముమ్మాటికీ అవుననే సంకేతాలు కనిపిస్తున్నాయి. ప్రజలు కూడా ఈప్రాంతాన్ని ప్రభుత్వాలు అశ్రద్ధ చేస్తున్నాయనే భావనకు చెక్ పెట్టేందుకు అవకాశాలు కూడా ఖచ్చితంగా ఉన్నాయి. ఏవిధంగా చూసినా జడ్పీ వైస్ చైర్మన్ పదవి విలీన మండలాలకు తప్పకుండా అవసరమే విలీన మండలాల ప్రజలు, రాజకీయ నాయకులు, రాజకీయ విశ్లేషకులు, మేధావులు, విద్యావేత్తలు, యువకులు చర్చలు చేస్తున్నారు. ఏలా చూసినా జడ్పీ వైస్ చైర్మన్, ఇస్తేనే సమతుల్యతను కూటమి పాటించినట్లుని భావించవచ్చు, రాబోవు అవసరాల రీత్యా విలీన మండలాలకు తగిన ప్రాధాన్యత కూడా అవసరమేనని రాజకీయ మేధావులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ తప్పుడు నిర్ణయాలు తీసుకొంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఏ రకంగా చూసినా విలీన మండలాలకు చెందిన జడ్పీ వైస్ చైర్మన్ ఇవ్వాల్సిందేనని డిమాండ్ తెరపైకి తెచ్చారు.

బి.జె.పి,కి కేటాయించాలనే డిమాండ్ కూటమిలో చర్చకు రావాలంటున్న స్థానిక ప్రజలు!..

పోలవరం ప్రాజెక్టు, విలీన మండలాలకు, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ పదవి అందని ద్రాక్షగా మిగిలిపోతుందా? ఎన్నో ఏళ్ళుగా రాజకీయ ప్రాధాన్యత, అభివృద్ధి అవకాశాలు కోసం, ఎదురుచూస్తున్న విలీన మండలాలకు ఈ పదవి దక్కుతుందా? లేదాఅన్న ప్రశ్న స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చాంశనీయంగా మారింది. కూటమి భాగస్వామిగా ఉన్న భారతీయ జనతా పార్టీ (బి.జె.పీ) జడ్పీ వైస్ చైర్మన్ పదని కేటాయించే అంశాన్ని కూటమి నాయకత్వం పరిశీలించాలని,స్థానికంగా డిమాండ్ వినిపిస్తోంది. పోలవరం,జిల్లా పరిషత్ పరిధిలోని విలీన మండలాలు, భౌగోళికంగా, సామాజికంగా, ఎన్నోప్రత్యేక సమస్యలను, ఎదుర్కొంటున్నాయి. పోలవరం ప్రాజెక్టు కారణంగా, పునరావాసం, రహదారులు, విద్యావైద్యం, త్రాగునీరు, సాగు నీరు, ఉపాధి వంటి సమస్యలు,ఈ ప్రాంతం ప్రజలను వెంటాడుతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో,జిల్లాపరిషత్ పాలక వర్గంలో విలీనమండలాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ, (బీ.జే.పీ) కూటమి మధ్య పదవుల పంపకాలపై రాష్ట్ర స్థాయిలో, చర్చలు జరుగుతున్న నేపథ్యంలో, పోలవరం,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పదవి, భారతీయజనతా పార్టీ (బి.జె.పీ)కి కేటాయించే అంశాలపై పరిశీలించాలని రాజకీయ మేధావులు, విశ్లేషకులు, విద్యావేత్తలు, కోరుతున్నారు. కూటమి భాగస్వామ్య ధర్మంలో భాగంగా భారతీయ జనతా పార్టీ, (బి.జె.పీ) కి, అవకాశం కల్పిస్తే విలీనమండలాల రాజకీయ ప్రాతి నిధ్యంపై కూడా చర్చకు అవకాశం ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు. ఈ నెల20తేదీన జడ్పీ ఛైర్మన్, వైస్ చైర్మన్, ఎన్నిక జరగనున్న నేపథ్యంలో కూటమి అధిష్టానం తీసుకొనే నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఆశక్తినెలకొంది.

సరైన నిర్ణయం తీసుకుంటుందా?

విలీన మండలాల ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ రాజకీయ సమతుల్యతకు, పెద్దపీట వేస్తూ జడ్పీ వైస్ చైర్మన్ పదవిపై కూటమి నాయకత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందా? లేక విలీన మండలాలకు ఈ పదవి మరోసారి ఎండమావిగానే మిగిలి పోతుందా?అనేది వేచి చూడాల్సిందే?

నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన లజాయింట్ కలెక్టర్



హోళగుంద, నవంబర్ 17, ప్రజా జ్యోతి న్యూస్: హోళగుంద మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మంగళవారం పరిశీలించారు. మండలంలోని సమ్మతగేరి, హోళగుంద, ఎల్లార్తి గ్రామాల్లో కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ విధానం, ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.నామినేషన్ ప్రక్రియ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో హోళగుంద తహసీల్దార్ లక్ష్మీ రాజు,ఎంపీడీవో సయ్యద్ ఉమర్ పాల్గొని నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను జాయింట్ కలెక్టర్‌కు వివరించారు.

ఎన్జీ రంగా వర్సిటీకి జాతీయ స్థాయిలో ఏ గ్రేడ్ గుర్తింపు

బాపట్ల వ్యవసాయ కళాశాలకు రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు, ఉపకులపతి సత్యనారాయణ



బాపట్ల నవంబర్ 17 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం జాతీయ స్థాయిలో ఐసీఏఆర్ ఏగ్రేడ్ అక్రిడిటేషన్ సాధించడం గర్వకారణ మని ఉపకులపతి డాక్టర్ పి.వి. సత్యనారాయణ తెలిపారు. గతంలో 2.86 స్కోరుతో బీ గ్రేడ్ లో ఉన్న విశ్వవిద్యాల యం ప్రస్తుతం 3.05 స్కోరుతో ఏ గ్రేడ్‌కు చేరుకుందని వెల్లడించా రు. ఈ గుర్తింపు ఐదేళ్లపాటు అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ప్రత్యేక జూమ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ గుర్తింపుతో విశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయిలో గుర్తింపుతో పాటు సీఎస్ఆర్ నిధులు, విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో రూ.4 కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యాంత్రీకరణ, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటుకు రూ.28 కోట్లు కేటాయించినట్లు వివరించారు.రైతులకు ఆధునిక వ్యవసాయ పరిశోధనలను చేరవేసేందుకు 3,500 మంది ఆదర్శ రైతులతో ప్రత్యేక నెట్‌వర్క్ ఏర్పాటు చేశామన్నారు. బాపట్లలో ప్రారంభించిన కృషి మార్గదర్శి కార్యక్రమాన్ని ప్రతినెలా కొనసాగిస్తామని, వ్యవసాయ రంగ నూతన అంశాలపై పక్షం రోజులకొకసారి అగ్రి టాక్స్ నిర్వహిస్తామని తెలిపారు. పీజీ విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌ల కోసం రూ.2.3 కోట్లు విడుదల చేసి బకాయిలను పూర్తిగా చెల్లించినట్లు వెల్లడించారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి అగ్రి స్టార్టప్ ఎక్స్‌పో, మెకనైజేషన్ మేళా, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో వివిధ వ్యవసాయ కళాశాలల అసోసియేట్ డీన్లు, అధ్యాపకులు, పరిశోధనా కేంద్రాల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీశైల ప్రాజెక్టు ముంపు బాధితులకు న్యాయం చేయాలనీ, జీ ఓ 98 అమలు చేసి నీటి ముంపు నిరుద్యోగులను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి పత్రం.



ప్రజా జ్యోతి నందికొట్కూరు నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలో శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు క్రింద సర్వం కోల్పోయి 1980 నుంచి 47 ఏళ్లుగా సహాయం కోసం, ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఇచ్చిన జీ ఓ నెంబర్ 98 నేటికీ సక్రమంగా అమలుకాక వెయ్యి కళ్ళతో నిరుద్యోగ యువత ఎదురు చూస్తున్నారని, వారి సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి మీరు సముచిత నిర్ణయం తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు కు మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం కారణంగా నిరాశ్రయులై, ప్రభావితమైన కుటుంబాల యొక్క దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల ను మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నానని అన్నారు.శ్రీశైలం ప్రాజెక్ట్ రాష్ట్రాభివృద్ధికి ఎంతో దోహదపడినప్పటికీ, దాని ఫలితంగా మా పార్లమెంట్ పరిధిలో అనేక గ్రామాలు నీట మునిగిపోవడం, వేలాది కుటుంబాలు తమ ఇళ్లను, వ్యవసాయ భూములను, సాంప్రదాయ జీవనాధారాలను కోల్పోవడం జరిగిందని, విస్తృత ప్రజా ప్రయోజనాల కోసం చేపట్టిన ఈ ప్రాజెక్ట్ కొరకు ఈ కుటుంబాలు అపారమైన త్యాగాలు చేశాయని, అయినప్పటికీ, దశాబ్దాలు గడిచినా, పునరావాస చర్యల కింద తమకు హామీ ఇచ్చిన ప్రయోజనాలు, ఉపాధి అవకాశాల కోసం ప్రభావిత కుటుంబాలలో చాలామంది ఇప్పటికీ ఎదురుచూస్తూనే ఉన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు దృష్టికి తెచ్చారు.శ్రీశైలం డ్యామ్ ముంపు నిర్వాసితుల సంఘం ప్రతినిధులు, అర్హులైన నిర్వాసిత కుటుంబాలకు ఉపాధి కల్పించే సమస్య చాలా కాలంగా పరిష్కారం కాకుండానే ఉందని విన్నవించారు. తేది 15.04.1986 నాటి జి.ఓ. ఎంఎస్. నెం. 98 ద్వారా అర్హులైన నిర్వాసిత కుటుంబాలకు ఉపాధి కల్పించబడిందని, తదనంతరం కొన్ని నియామకాలు కూడా జరిగాయని వారు ఇంకా సమర్పించారు. అయినప్పటికీ, అనేక అర్హులైన కుటుంబాలు ఉపాధి పొందలేకపోయారని, వారు తమ ప్రయత్నం ప్రభుత్వం, వివిధ అధికారుల ముందు కొనసాగిస్తూనే ఉన్నారని తెలిపారు.తదనంతర ప్రభుత్వ నిర్ణయాలు, కోర్టు విచారణల ఫలితంగా 674 మంది నిర్వాసితులకు, కుటుంబాలకు ఉపాధి కల్పించబడిందని, అయితే అదే తరహా అర్హత గల కుటుంబాలు ఇంకా పరిశీలన కోసం ఎదురుచూస్తున్నారని కూడా సంఘం నాయకులు నా దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఒకే ప్రాజెక్ట్ కారణంగా ఒకే రకమైన నిర్వాసితత్వం, నష్టాన్ని చవిచూసిన కుటుంబాలను, కేవలం వారి క్లెయిమ్‌లను ముందుగా పరిష్కరించలేకపోయారన్న కారణంతో అసమానంగా చూడకూడదన్నదే వారి ప్రధాన ఆవేదన నేను మీ దృష్టికి తెస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.ఈ కుటుంబాలు సంవత్సరాలుగా ఈ విషయం కోసం పోరాడుతున్నాయి. స్థానభ్రంశం చెందిన వారిలో చాలామంది వృద్ధులై, కొన్ని సందర్భాల్లో మరణించారు. దీంతో వారి పునరావాసంలో భాగంగా ఆశించిన సహాయం కోసం వారి పిల్లలు, మనవళ్లు ఈ పోరాటాన్ని కొనసాగించాల్సి వస్తోంది. శ్రీశైలం ప్రాజెక్ట్ కోసం ఇప్పటికే తమ ఇళ్లు, భూములు, జీవనోపాధులను వదులుకున్న కుటుంబాలకు ఈ సుదీర్ఘ అనిశ్చితి తీవ్రమైన కష్టాలను కలిగించిందని, ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ సభ్యురాలిగా వారి సమస్యను కరుణతో, న్యాయబద్ధంగా పరిశీలించాలని నేను మీకు విన్నపం చేస్తున్నా అన్నారు. వారి అభ్యర్థన కేవలం ఒక ప్రయోజనం కోసం కాదు, రాష్ట్ర అభివృద్ధి కోసం అంతులేని త్యాగం చేసిన కుటుంబాల పునరావాస బాధ్యతలను నెరవేర్చడం కోసం.అందువల్ల, సంబంధిత శాఖలచే ఈ విషయాన్ని, ముఖ్యంగా గత ప్రభుత్వ ఉత్తర్వులు, నిర్వాసిత కుటుంబాలకు చేసిన తదుపరి నియామకాలు, మిగిలిన అర్హులైన కుటుంబాల క్లెయిమ్‌లకు సంబంధించి, సమగ్రంగా పరిశీలించవలసిందిగా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నానని సీఎం చంద్రబాబు ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. అంతేకాకుండా, ఇదే విధమైన పరిస్థితుల లో ఉన్న నిజంగా అర్హులైన శ్రీశైలం ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబాలన్నింటికీ, వర్తించే ప్రభుత్వ విధానం, నిబంధనల ప్రకారం అనుమతించబడిన చోట ఉపాధితో సహా, వివక్ష లేకుండా తగిన సహాయాన్ని అందించాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను న్యాయమైన, మానవతా దృక్పథంతో ముగించడానికి దయచేసి తగిన నిర్ణయం తీసుకోవాలని నేను అభ్యర్థిస్తున్నానన్నారు.బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడటంలో మీ దయగల జోక్యానికి నేను కృతజ్ఞుడనై ఉంటానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సీఎం చంద్రబాబు ను ఢిల్లీలో కోరారు.

రెండో విడత పంచాయతీ నామినేషన్లకు పటిష్ట భద్రత

ఏడు మండలాల్లో 58 కేంద్రాల ఏర్పాటు. 250 మంది పోలీసులతో బందోబస్తు



బాపట్ల నవంబర్ 17 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) జిల్లాలో రెండో విడత పంచాయతీ ఎన్నికల నామి నేషన్ల ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. చీరాల, వేమూరు నియోజక వర్గాల పరిధిలోని ఏడు మండలాల్లో 113 పంచాయతీ లకు సంబంధించి 58 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల వద్ద సుమారు 250 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు.మొత్తం నామినేషన్ కేంద్రాల్లో ఏడు అత్యంత సమస్యాత్మకమైనవిగా, మరో 15 సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. ఆయా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఇద్దరు డీఎస్పీల పర్యవేక్షణలో భద్రతను కట్టుదిట్టం చేశారు. సమస్యాత్మక కేంద్రాలపై డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేశారు.జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్, నామినేషన్ కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటాయని ఎస్పీ స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రాలకు ర్యాలీలు, ఊరేగింపులుగా రావడం, గుంపులుగా చేరడం నిషేధమన్నారు. కేంద్రాల పరిధిలో వంద మీటర్ల లోపు గుమిగూడటం, నినాదాలు చేయడం, ఎన్నికల ప్రచారం నిర్వహించడం అనుమతించబడదని తెలిపారు.మొదటి విడత పంచాయతీ, బాపట్ల మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, అదే తరహాలో రెండో విడత నామినేషన్లు కూడా సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు సంయమనం పాటిస్తూ నిబంధనలను విధిగా అనుసరించాలని, ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు.

గ్రామపంచాయతీ ఎన్నికలు నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి!

నవంబర్ 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ.. 21న పరిశీలన

కూనవరం: నవంబర్ 17, (ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు)పోలవరం జిల్లా కూనవరం మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు--2026 నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు సంబంధించిన నామినేషన్లను నిర్దేశించిన స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో స్వీకరించనున్నారు.

నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వివరాలు ఇలా ఉన్నాయి.

చూచిరేవులగూడెం స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయం: కరకగూడెం, చూచిరేవులగూడెం, మర్రిగూడెం, జగ్గవరం గ్రామపంచాయతీలకు సంబంధించిన నామినేషన్లు ఇక్కడ స్వీకరిస్తారు.

వెంకటాయపాలెం స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయం: పోచవరం, కాచవరం, వెంకటాయపాలెం, టేకుబాక గ్రామపంచాయతీల నామినేషన్లు ఇక్కడ స్వీకరిస్తారు.



కూటూరు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయం: కూటూరు, అభిచర్ల, రేగులపాడు, లింగాపురం గ్రామపంచాయతీలకు సంబంధించిన నామినేషన్లు స్వీకరిస్తారు.

కూనవరం స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయం: పెద్దార్కూరు, చిన్నార్కూరు, కూనవరం, కొండ్రాజుపేట గ్రామపంచాయతీల నామినేషన్లు ఇక్కడ స్వీకరిస్తారు. ఈ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ 2026 నవంబర్ 18 నుంచి 20వ తేదీ వరకు కొనసాగనుంది. అనంతరం నవంబర్ 21వ తేదీన నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) నిర్వహించనున్నారు. ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు తమకు కేటాయించిన నామినేషన్ కేంద్రాలను ముందుగానే గుర్తించి, నిర్దిష్ట గడువులో నామినేషన్లు దాఖలు చేయాలని సూచించారు.

15 ఏళ్ల పాత్రికేయ ప్రస్థానం నుంచి గ్రామ సర్పంచ్ బరిలోకి.. మద్దూరు స్వామన్న

భాస్కరాపురం అభివృద్ధే లక్ష్యంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి ప్రకటన

ప్రజా సమస్యలపై కలం పోరు.. ఇక గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధం

ప్రజా జ్యోతి నందికొట్కూరు పాత్రికేయ రంగంలో 15 సంవత్సరాలుగా కొనసాగుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ, నిజాలను నిర్భయంగా రాస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ జర్నలిస్టు మద్దూరు స్వామన్న ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నారు. డిసెంబర్ 2న జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాస్కరాపురం గ్రామ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఇన్నాళ్లు ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన కలం ద్వారా పోరాడిన ఆయన, ఇకపై గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యక్షంగా పనిచేయాలనే సంకల్పంతో ఎన్నికల బరిలోకి దిగుతున్నారు.గత 15 సంవత్సరాలుగా నందికొట్కూరు నియోజకవర్గంలో పాత్రికేయుడిగా పనిచేస్తున్న మద్దూరు స్వామన్న ప్రజా సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న మౌలిక వసతుల కొరత, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక అంశాలను తన కథనాల ద్వారా ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. అధికారుల నిర్లక్ష్యం ఎక్కడ కనిపించినా, ప్రజలకు అన్యాయం జరిగినా వాటిని నిర్భయంగా ప్రశ్నిస్తూ పాత్రికేయ వృత్తిలో తనదైన శైలిని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు, వివిధ రంగాల ప్రముఖులు, ప్రజాప్రతినిధుల మన్ననలు పొందారు.

గ్రామ అభివృద్ధే ప్రధాన అజెండా

భాస్కరాపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు స్వామన్న ప్రకటించారు. గ్రామంలో తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు.

అధికారులతో సమన్వయమే అభివృద్ధికి మార్గం

15 సంవత్సరాల పాత్రికేయ అనుభవంతో ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ఉన్న పరిచయాలను గ్రామ అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చని స్థానికంగా చర్చ జరుగుతోంది. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనుల కోసం సంబంధిత అధికారులను కలిసి వినతులు సమర్పించడం, ప్రభుత్వ నిధులు మంజూరయ్యేలా కృషి చేయడం, ప్రజాప్రతినిధుల సహకారంతో పెండింగ్ సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలనే ఆలోచనతో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రజల సహకారంతో స్వతంత్ర పోరు

ఏ రాజకీయ పార్టీకి పరిమితం కాకుండా స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్న మద్దూరు స్వామన్నకు గ్రామ ప్రజల నుంచి లభించే మద్దతు తనకు ప్రోత్సాహంగా నిలుస్తోందని ఆయన వర్గీయులు పేర్కొంటున్నారు. ఇప్పటివరకు ప్రజల తరఫున వార్తలు రాసిన వ్యక్తి, ఇప్పుడు అదే ప్రజల మధ్యకు వచ్చి గ్రామ అభివృద్ధి బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతుండటం భాస్కరాపురం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. పాత్రికేయుడిగా ప్రజల గొంతుకగా నిలిచిన మద్దూరు స్వామన్న, సర్పంచ్‌గా అవకాశం లభిస్తే గ్రామ సమస్యల పరిష్కారానికి ఎలాంటి కార్యాచరణ రూపొందిస్తారో, అభివృద్ధి పనులను ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారో వేచి చూడాల్సి ఉంది. మొత్తానికి 15 ఏళ్ల పాత్రికేయ ప్రస్థానం తర్వాత గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఆయన ఎన్నికల బరిలోకి దిగడం భాస్కరాపురం గ్రామ రాజకీయాల్లో ఆసక్తిని కలిగిస్తోంది.



గతజడ్పీ.టి.సి,ఎన్నికలు రిహార్సల్స్?..

సవాల్ గా మారిన పంచాయతీ ఎన్నికలు!..

వరరామచంద్రాపురం, నవంబర్ 17 (ప్రజాజ్యోతి ప్రతినిధి) మొన్న జరిగిన ఎం.పి.టి.సి, ఎన్నికలు రిహార్సల్స్ అయితే, ప్రస్తుతం జరిగే పంచాయతీ ఎన్నికలు సవాల్ గా మారాయి. గత తప్పులను బేరుజీ వేసుకోని మళ్లీ, మళ్లీ, పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అయితే ఇక్కడ చిన్న లాజిక్ ఉంది. ఎం.పి.టి.సి, ఎన్నికలు పార్టీ గుర్తులతో జరిగిన ఎన్నికలు, ప్రస్తుతం జరిగే పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తులు లేకుండా జరిగే ఎన్నిక, స్థానిక వ్యక్తుల ప్రవర్తనపై ఆధారపడి ఉంటుందని, సామాజిక వర్గాల సమీకరణాలు, పోటీలో ఉన్న వ్యక్తి పై నమ్మకం పార్టీ పెర్ఫార్మన్స్ పై ఆధారపడి విజయం సాధిస్తారు. అర్థబలం, అంగబలం, కొంత పని చేసినా వ్యక్తిత్వం పై విజయావ కాశాలు ఉంటాయి. పార్టీ గుర్తులు, లేకపోవడంతో తట స్థఓటింగ్ పై గెలు పోటములు ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా సి.పి.ఎం, పార్టీ, (కమ్యూనిస్టు పార్టీ) వై.ఎస్.ఆర్, కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ (కూటమి జనసేన, భారతీయ జనతా పార్టీ) ఇలా ప్రస్తుతం పోటీలో ఉంటారు. ఎం.పి.టి.సి,



7 స్థానాలైతే, పంచాయతీ సర్పంచ్ స్థానాలు, 11 పంచాయతీలు, పార్టీలు, ఇక్కడ మిస్టేక్ చేస్తే ఓటర్ కన్ఫ్యూజన్ లో పడతారు .ఒంటరి పోరు ఒకరకమైన, ఫలితాలు ఇస్తే? పొత్తులు ఏలా ఉంటాయో? పొత్తులు పొడుస్తాయోలేదో వేచి చూడాల్సిందే? ప్రస్తుతం నడుస్తున్న ట్రెండ్ లో ఓటర్ నాడీ మనం అంచనా వేసే పరిస్థితి లేదు?



ఓటర్లే నాయకులను అంచనా వేస్తున్నారు. కలిస్తే మిశ్రమ ఫలితాలను, చూస్తాం ఎవరికి వారు పోటీలో ఉంటే అధికార పార్టీకి అడ్వాంటేజ్ ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గతతప్పులను సరి చేసుకొని గ్రూప్ తగాదాలు పక్కనపెట్టి, ఐక్యమత్యంతో ముందుకు వెళ్తే అద్భుతమైన ఫలితాలు చూడోచ్చు.

మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి,కలెక్టర్

ద్యాసంస్థల్లో విస్తృత అవగాహన.. అక్రమ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులకు ఆదేశం.

బాపట్ల నవంబర్ 17 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) యువత భవిష్యత్తును మత్తు పదార్థాలు చిదిమేయకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులకు స్పష్టం చేశారు. పొగాకు, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థి దశ నుంచే చైతన్యం కల్పించాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పొగాకు, మత్తు పదార్థాల నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు విద్యార్థులతో స్టూడెంట్స్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. కేవలం పాఠ్య బోధనకే పరిమితం కాకుండా, విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దే సామాజిక బాధ్యతను ఉపాధ్యాయులు, అధ్యాపకులు గుర్తించాలని పేర్కొన్నారు. విద్యాసంస్థలకు వంద అడుగుల పరిధిలో పొగాకు, మత్తు పదార్థాల విక్రయాలు జరగకుండా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల అక్రమ విక్రయాలు, రవాణాపై పోలీసులు నిరంతర నిఘా ఉంచాలని, అవసరమైన చోట డెకాయ్ ఆపరేషన్లు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం, మద్యపానానికి పాల్పడిన వారిపై జనవరి నుంచి అక్టోబర్ వరకు జిల్లావ్యాప్తంగా 661 మందికి రూ.91,600 జరిమానా విధించినట్లు వెల్లడించారు. డ్రంక్



అండ్ డ్రైవ్ తనిఖీలతో పాటు కోట్పా నిబంధనల అమలును మరింత పటిష్టం చేయాలని తెలిపారు. పొగాకు సాగు చేస్తున్న రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించేలా వ్యవసాయ శాఖ అధికారులు చొరవ చూపాలన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి కమిటీ లీగల్ కన్సల్టెంట్, న్యాయవాది శివశంకర్ మాట్లాడుతూ కోట్పా చట్టం కింద ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, పోలీసుల క్షేత్రస్థాయి పర్యవేక్షణతో గంజాయి వంటి మాదకద్రవ్యాల నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.సమావేశంలో ఏఎస్పీ సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, డీసీహెచ్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పద్మావతి, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ డాక్టర్ శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి కోదండరాం, మెప్మా పీడీ ఆనందసత్యపాల్, కమిటీ సభ్యులు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ నుంచి టీడీపీలోకి చేరికలు...!

హోళగుందలో టీడీపీకి పెరుగుతున్న ఆదరణ..



హోళగుంద, నవంబర్ 17 (ప్రజా జ్యోతి న్యూస్): హోళగుందలో తెలుగుదేశం పార్టీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు టీడీపీలో చేరుతుండటంతో స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి.ఈ క్రమంలో హోళగుందకు చెందిన వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ దొడ్డ బసప్ప, మల్లయ్యలు ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై నమ్మకంతోనే టీడీపీలో చేరినట్లు వారు ప్రకటించారు.స్థానికంగా నాయకుల చేరికలతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. హోళగుందలో టీడీపీ బలోపేతానికి ఈ చేరికలు మరింత దోహదపడతాయని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హనుమప్ప, తెలుగు యువత మండల అధ్యక్షుడు బకాడీ వీరేష్ తదితరులు పాల్గొన్నారు

నెగ్గిపూడి సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా కొవ్వూరి సీత నామినేషన్ దాఖలు.



పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం నవంబర్ 17. పెనుమంట్ర మండలం నెగ్గిపూడి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా కొవ్వూరి సీతా వెంకట నాగలక్ష్మి,(కొవ్వూరి సీత), నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కొవ్వూరి సీత మాట్లాడుతూ నెగ్గిపూడి వనంపల్లి, వెలమపేట గ్రామ యువత, మహిళలు, గ్రామ ప్రజల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచానన్నారు. నెగ్గిపూడి గ్రామపంచాయతీ పరిధిలోని నెగ్గిపూడి, వనంపల్లి, వెలమపేటలలో గత 20 సంవత్సరాల నుండి కొవ్వూరి సీతగా, సీతక్కగా సుపరిచితురాలైన తనకు మూడుసార్లు పంచాయతీ వార్డు సభ్యురాలుగా ప్రజాసేవ చేసే అవకాశం కల్పించారన్నారు. నిస్వార్థముగా, అందరికి అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమములు చెయ్యటం జరిగిందన్నారు. ఇప్పుడు సర్పంచ్ గా నెగ్గిపూడి అభివృద్ధికి మరిన్ని సేవలు అందించుటకు 26వ తేదీన జరగబోయే ఎన్నికలలో తనకు విజయం చేకూర్చాలని కోరారు.

వెలమకూరు సర్పంచ్ అభ్యర్థిగా శ్రీ లక్ష్మీ నామినేషన్



ప్రజా జ్యోతి న్యూస్ దేవనకొండ రిపోర్టర్ (.రాఘవేంద్ర) దేవనకొండ మండలం వీరంకుర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శ్రీలక్ష్మి ర్యాలీ గా వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. ఆమె అభ్యర్థిత్వని మాజీ సర్పంచ్ భాస్కర్ గారు బలపరిచారు. గ్రామంలో రహదారులు డ్రైనేజీ నీరు సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.

కప్పట్రాళ్ల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పాలే గారి జయలక్ష్మి నామినేషన్



ప్రజా జ్యోతి న్యూస్ దేవనకొండ రిపోర్టర్ (రాఘవేంద్ర).దేవనకొండ మండలం కప్పట్రాళ్ల సర్పంచ్ అభ్యర్థిగా కూటమి బలపరిచిన పాలే గారి జయలక్ష్మి ఎన్నికల బరిలో నిలిచారు. కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడు కోడలు అయిన జయలక్ష్మి అభ్యర్థి వానికి బీసీ కార్పొరేషన్ చైర్ పర్సన్ బొజ్జమ్మగారు మద్దతు తెలిపారు. గ్రామ అభివృద్ధి. ప్రజల సంక్షేమం లక్ష్యంగా పోటీ చేస్తున్న ఆమె ప్రజలు ఆదరాభిమానాలతో గెలిచి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు.

బాపట్ల రూపురేఖలు మార్చడమే లక్ష్యం. ఇస్కా సునీల్

డ్రైనేజీ నుంచి రోడ్ల విస్తరణ వరకు సమగ్ర అభివృద్ధి. ప్రజల వద్దకే వెళ్లి సమస్యల పరిష్కారం



బాపట్ల నవంబర్ 17 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల పట్టణానికి కొత్త రూపునివ్వడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే తన లక్ష్యమని కూటమి చైర్మన్ అభ్యర్థి ఇస్కా సునీల్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం బాపట్ల బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పట్టణ అభివృద్ధిపై తన ఆలోచనలను వెల్లడించారు.పట్టణంలో దీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయడం, పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచడం, రహదారుల విస్తరణ, పట్టణంలోని ప్రధాన ప్రాంతాల సుందరీకరణపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా నేరుగా ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటానని, సమస్యల తీవ్రతను బట్టి ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అభివృద్ధి అంటే కేవలం నిర్మాణాలు చేపట్టడం మాత్రమే కాదని, ప్రతి వీధిలోనూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమేనని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మద్దతుతో తాను ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కృష్ణప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సహకారం తనకు అండగా ఉందన్నారు.రాష్ట్రంలో డబుల్ ఇంజన్ పాలన కొనసాగుతున్న నేపథ్యంలో బాపట్ల మున్సిపల్ పీఠాన్ని కూడా కూటమి కైవసం చేసుకుంటే ట్రిపుల్ ఇంజన్ తరహాలో అభివృద్ధికి మరింత వేగం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. విశాఖపట్నానికి వస్తున్న ఐటీ ప్రాజెక్టుల్లో కొన్నింటిని బాపట్లకు తీసుకువచ్చే దిశగా ప్రయత్నిస్తానని, తద్వారా పట్టణ యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నది తన ఆకాంక్ష అని వివరించారు.తాను ఏ కార్యక్రమం ప్రారంభించినా ముందుగా మీడియా ప్రతినిధులతోనే మొదలుపెడతానని, ప్రజలకు మరియు పాలకులకు మధ్య వారధిగా పనిచేసే మీడియాకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని అన్నారు.ఈ సమావేశంలో బాపట్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు బాలనారాయణ, సీనియర్ నాయకులు బాబు నాగేంద్ర, జిల్లా ఇన్‌చార్జి వెంకయ్యనాయుడు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఏనుముల నాగేశ్వరరావు, రామకృష్ణ, ఎంపీటీసీ లావణ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఐదు పంచాయతీల్లో సీపీఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి









కూనవరం, నవంబర్17,(ప్రజా జ్యోతి ప్రతినిధి కిరణ్ బాబు)పోలవరం జిల్లా కూనవరం మండలంలోని మార్తా శ్రీరామమూర్తి భవనంలో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కూనవరం మండలంలోని ఐదు పంచాయతీల్లో సీపీఎం పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను మండల కమిటీ ఆమోదంతో ప్రకటించారు.ఐదు పంచాయతీల పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయానికి ఆయా ప్రాంతాల మండల నాయకత్వం, శాఖ కార్యదర్శులు, శాఖ కార్యకర్తలు, పార్టీ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ



సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, మండల కమిటీ సభ్యులు తాలూరి శ్రీనివాసరావు, తెల్లం



తమ్మయ్య పాల్గొన్నారు.ఈ కింద పంపిస్తున్న ఫోటోలు ఆయా పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు గమనించగలరు

ప్రభుత్వ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

పెండింగ్ ఇళ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి గడువులోగా పూర్తి చేయాలి

లబ్ధిదారుల వారీగా ప్రగతిని సమీక్షించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్

నంద్యాల, నవంబరు 17 (ప్రజా జ్యోతి) జిల్లాలో ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ జి. సూరజ్ ధనుంజయ్ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన మొదటి, రెండో విడత పట్టణ పథకాలు, ప్రధానమంత్రి జన్మన్ తదితర పథకాల కింద చేపట్టిన గృహ నిర్మాణాల్లో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో గృహ నిర్మాణ పథకాల అమలు, పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాల వారీగా లబ్ధిదారుల ఎంపిక, ఇళ్ల నిర్మాణాల ప్రారంభం, కొనసాగుతున్న పనుల పురోగతి, ఇంకా నిర్మాణాలు ప్రారంభించని ఇళ్ల వివరాలను సమగ్రంగా సమీక్షించారు.ప్రతి పథకం కింద లబ్ధిదారుల వారీగా గృహ నిర్మాణాల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించాలని జేసీ ఆదేశించారు. ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించని వారిని, రుణాలు పొందని లబ్ధిదారులను గుర్తించి, వారి సమస్యలను పరిష్కరించి నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి రెండు రోజుల్లోగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.జిల్లాలోని ఆరు పురపాలక సంఘాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న, ఇంకా నిర్మాణాలు ప్రారంభించని ఇళ్ల పనులను వెంటనే ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన ప్రతి ఇంటి పనులు వేగంగా సాగేలా నిరంతరం పర్యవేక్షించాలని, లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించి నిర్మాణాల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు. ప్రత్యేకంగా ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద చేపట్టిన గృహ నిర్మాణాల ప్రారంభం, పూర్తి చేసే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని జేసీ సూచించారు. ఈ పథకం నిర్దిష్ట కాలపరిమితితో కూడుకున్నందున లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు తదుపరి సమీక్ష సమావేశానికి ప్రతి లబ్ధిదారుడి ఇంటి నిర్మాణ స్థితిగతులతో కూడిన వివరాల జాబితాను సిద్ధం చేసుకోవాలని, జిల్లాలోని అన్ని పురపాలక సంఘాల సమగ్ర ప్రగతి నివేదికను రెండు



రోజుల్లోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీహరి గోపాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండటమే వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది

ఎక్సైజ్ సిఐ శివ సాగర్

ఎస్ కె పి డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన



గుంతకల్లు నవంబర్ 17 (ప్రజా జ్యోతి): విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండటమే వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని గుంతకల్లు ఎక్సైజ్ సిఐ శివసాగర్ విద్యార్థులకు తెలిపారు. మంగళవారం అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) లో ఎన్ఎస్ఎస్ మరియు ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె లక్ష్మయ్య అధ్యక్షతన విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు ఎక్సైజ్ సీఐ శివసాగర్ హాజరై మాట్లాడుతూ మాదకద్రవ్యా లు మరియు ఇతర మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యం, విద్యాభ్యాసం, కుటుంబ జీవితం, సమాజం పై కలిగే ప్రతికూల ప్రభావాలను విద్యార్థులకు ఆయన వివరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసు శాఖకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండటమే వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చు కోవాలని, సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూల నకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు సుశీలమ్మ, జి శ్రీరామ్ మూర్తి, ఎస్ కె పి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. రవిశంకర్ శర్మ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. కె. హనుమంత రెడ్డి, ఎన్ఎస్ఎస్ పీవోలు శ్రీనీలం నారాయణ, డా. కె. రవి శంకర్, ఎస్ఏఎస్ఏ కోఆర్డినేటర్ ఎన్.ఎ. అల్తాఫ్, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్తును కాపాడేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలి

ఎస్పీ జగదీష్. సార్.ప్రత్యేక దృష్టి సారించాలి

-- వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య



మా ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బుతాడిపత్రి:అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణ పరిసర ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్, మట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ వ్యసనాలు, అక్రమ కార్యకలాపాల ప్రభావంతో యువత భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని, అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాల్మీకి సేవాదళ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో పోలీస్ శాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరించి, గంజాయి, డ్రగ్స్, మట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని వారు కోరారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యపై జిల్లా ఎస్పీ జగదీష్ . ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత ప్రాంతాల్లో పోలీసుల పర్యవేక్షణ పెంచి, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య కోరారు.ప్రతి ఆడబిడ్డకు, ప్రతి బాధిత కుటుంబానికి వాల్మీకి సేవాదళ్ అండగా ఉంటుంది అని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో మత్తు పదార్థాలు, జూదం వంటి దుష్ప్రవర్తనలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు పోలీస్ శాఖకు సహకరిస్తామని తెలిపారు.యువతను చెడు వ్యసనాల నుంచి దూరం చేసి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మట్కా, పేకాట, గంజాయి, డ్రగ్స్ రహిత సమాజం ఏర్పడితేనే ప్రజలు ప్రశాంతంగా జీవించగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య, తాడిపత్రి టౌన్ ప్రెసిడెంట్ నాగేంద్ర, తాడిపత్రి సహాయ కార్యదర్శి సురేష్ వాల్మీకి పాల్గొన్నారు.

గుమ్మరేగుల టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా పసగొడుగుల సుజాత రమణ

కూటమి అభ్యర్థికి మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పిలుపు





రౌతులపూడి, నవంబర్ 17 (ప్రజాజ్యోతి న్యూస్):రౌతులపూడి మండలం గుమ్మరేగుల గ్రామ తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పసగొడుగుల సుజాత రమణను గౌరవ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ప్రకటించారు. ఆమెకు కూటమి తరపున మద్దతు ప్రకటిస్తూ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బలపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి అభ్యర్థులకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరారు. గుమ్మరేగుల గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం పసగొడుగుల సుజాత రమణను ఆదరించి, సర్పంచ్‌గా గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మరేగుల గ్రామ పెద్దలు ఓటమి నాయకులు పాల్గొన్నారు

కంబదూరు సర్పంచ్ అభ్యర్థిగా గంగాదేవి ఆనందరాజ్ నామినేషన్ దాఖలు

టీడీపీ బలపరిచిన అభ్యర్థిగా బరిలోకి.. గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యమని వెల్లడి





కంబదూరు నవంబర్: 17(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలోకి గంగాదేవి ఆనందరాజ్ దిగారు. ఇందులో భాగంగా మంగళవారం ఆమె సర్పంచ్ అభ్యర్థిగా స్థానిక నామినేషన్ కేంద్రంలో ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిగా ఆమె ఎన్నికల బరిలో నిలవనున్నారు.ఈ సందర్భంగా గంగాదేవి ఆనందరాజ్ మాట్లాడుతూ.. కంబదూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలందరూ తనకు మద్దతుగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. గ్రామంలోని ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ముఖ్యంగా తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, అంతర్గత రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే పదవిని బాధ్యతగా భావించి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, గ్రామంలోని ప్రతి వార్డును అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కంబదూరు గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

ప్రతిభకు పట్టం. విజేతలకు ఎస్పీ వకుల్ జిందాల్ ప్రోత్సాహం

పోలీస్ అమరవీరుల సంస్మరణ పోటీల్లో ప్రతిభ చాటిన పోలీస్ సిబ్బంది, విద్యార్థులు. నగదు బహుమతుల ప్రదానం



గుంటూరు నవంబర్ 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించాలనే లక్ష్యంతో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ నగదు బహుమతులు అందజేశారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గత నెలలో పోలీస్ శాఖ నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీల్లో పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాల చిన్నారులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో విజేతలను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ఇతర రంగాల్లోనూ విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవాలని, చిన్ననాటి నుంచే సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే భవిష్యత్తులో గొప్ప విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు.వ్యాసరచనలో విజేతలు, పోలీస్ సిబ్బంది విభాగంలో ఎన్. కాంతకుమారి, పి. అరుణకుమారి, బి. జాస్మిన్ బహుమతులు పొందారు. పోలీస్ కుటుంబాల విభాగంలో షేక్ ఫర్వాజ్ అహ్మద్, టి. శ్వేత (విజ్ఞాన్ లారా, గుంటూరు), ఎస్.కె. సభనం (జేకేసీ కళాశాల) విజేతలుగా నిలిచారు. పాఠశాల విద్యార్థుల విభాగంలో కె. కార్తికేయ (నవీన్ విద్యానికేతన్, నల్లపాడు), బి. దీపు (రవీంద్ర భారతి స్కూల్, తాడేపల్లి), టి.బి.వి.ఎన్. సౌ. (అశోక హైస్కూల్, పెదనందిపాడు) బహుమతులు అందుకున్నారు.ఉపన్యాస పోటీల్లో విజేతలు: పోలీస్ సిబ్బంది విభాగంలో బి. జాస్మిన్, టి. అరుణకుమారి, ఎన్. కాంతకుమారి; పోలీస్ కుటుంబాల విభాగంలో కె. రాజేష్ గౌడ్, ఎం. శాలిని (విట్ కళాశాల), ఎస్.కె. పర్వాజ్ అహ్మద్ ప్రతిభ చాటారు. పాఠశాల, కళాశాలల విభాగంలో కె. కార్తికేయ (నవీన హైస్కూల్, నల్లపాడు), ఎం. శ్రీదేవి (గర్ల్స్ హైస్కూల్, తెనాలి), ఎస్.కె. సుమయ (జి.సి.ఎస్. జూనియర్ కళాశాల) బహుమతులు పొందారు.చిత్రలేఖనంలో విజేతలు: పోలీస్ సిబ్బంది విభాగంలో టి. అరుణకుమారి, ఎన్. కాంతకుమారి; పోలీస్ కుటుంబాల విభాగంలో టి. భవ్యశ్రీ (లిటిల్ పవర్ స్కూల్), ఎం. శాలిని, ఎం.వి. మంజుష (విట్ కళాశాల); పాఠశాల, కళాశాలల విభాగంలో టి. మోక్షశ్రీ (లోటస్ హైస్కూల్), యుగ్మాప్రియ (ఆపిల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, మేడికొండూరు), ఎన్. భవాని (జడ్పీ హైస్కూల్, గారపాడు) బహుమతులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ సంకురయ్య, వెల్ఫేర్ ఆర్ఐ సురేష్, అడ్మిన్ ఆర్ఐ కృష్ణయ్య, ఎం.టి. ఆర్ఐ శ్రీహరి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సున్నంపాడు గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేయటానికి జన సమీకరణతో తరలిన యర్రబోలు అరుణా కుమారి....!!






జి.కొండూరు :(నవంబర్ 17,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు): జి.కొండూరు మండల పరిధిలోని సున్నంపాడు గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేయడానికికూటమి ప్రభుత్వ నాయకులు జనసేన పార్టీ యువ నేత యర్రబోలు నాగేశ్వరరావు, సతీమణి యర్రబోలు అరుణకుమారి అత్యధిక మంది జన సమీకరణతో మంగళవారం నామినేషన్ కు తరలి వెళ్లారు. ఈ నామినేషన్ కు యువకులు బైకులకు తెలుగుదేశం పార్టీ....జనసేన పార్టీ.... జనతా పార్టీ జెండాలు కట్టి పలు నినాదాలు చేసుకుంటూ... తెలుగుదేశం వర్ధిల్లాలి....జనసేన పార్టీ వర్ధిల్లాలి... అంటూ ఉత్సాహభరితంగా నామినేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ నామినేషన్ కు గ్రామంలో యువకులు పార్టీలకు అతీతంగా నామినేషన్ కు తరలిరావడం విశేషంగా చెప్పవచ్చు. ఈ సందర్భంగా గ్రామంలో పలువురు పెద్దలు పత్రికా ముఖంగా మాట్లాడుతూ....గ్రామంలో సర్పంచ్ పదవిని దీర్ఘకాలంగా ఒకే కుటుంబంలో పాలన సాగుతూ వచ్చిందని,ఈసారి గ్రామంలో మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగానే సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యర్రబోలు అరుణా కుమారి మాట్లాడుతూ.... తాను సర్పంచ్ గా గెలుపొందితే డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని హర్షత కలిగిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు పెన్షన్లు పంపిణీ జరిపిస్తానని.... త్రాగునీటి సమస్య రాకుండా చూస్తానని గ్రామస్తులకు పత్రికా ముఖంగా హామీ ఇస్తున్నట్లు అరుణకుమారి తెలిపారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు మీ పవిత్రమైన... అతి విలువైన ఓటు ముద్రను తనకు వేసి గ్రామ అభివృద్ధికి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరుతున్నట్లు అరుణా కుమారి తెలిపారు.



తెలుగుదేశంలో చేరిన జిన్నూరు పెదపేట కాలనీవాసులు



పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 17.పోడూరు మండలం జిన్నూరు లోని పెద్దపేటకు చెందిన కాలనీవాసులు 26 కుటుంబాలకు చెందిన వారంతా కూటమి సర్పంచ్ అభ్యర్థి పెన్మెత్స సత్యనారాయణరాజు (సతీష్) సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించినందుకు ఆకర్షితులై టిడిపి పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు. జిన్నూరు పంచాయతీ సర్పంచ్ పదవికి కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పెన్మత్స సత్యనారాయణరాజు విజయానికి తామందరం కృషి చేస్తామని తెలిపారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యే, రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆశీస్సులతో సర్పంచ్ ఎన్నికలలో నిలబడుతున్న పెన్మత్స సత్యనారాయణ రాజును గెలిపించడమే తమ ధ్యేయమని పార్టీలో నూతనంగా చేరిన 26 కుటుంబాల సభ్యులు ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడంవలన కూటమి మద్దతు అభ్యర్థిని గెలిపించుకోవడం వలన అభివృద్ధి ప్రదాత నిమ్మల రామానాయుడు జిన్నూరును మరింత అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు. జిన్నూరు సర్పంచ్ అభ్యర్థి సత్యనారాయణ రాజు సౌమ్యుడు అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి, నిబద్ధత, అంకితభావంతో పనిచేసే వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు వివంసి వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు, సొసైటీ అధ్యక్షుడు దేవళ్ల ప్రసాద్, బీసీ వైస్ చైర్మన్ దేవళ్ల కోటి రామ మోహన్, టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు పాలవలస తులసిరావు, ఎంపీటీసీ సభ్యులు గుబ్బల శ్రీరామ్, పి విజయ కుమారి, పార్టీ అధ్యక్షుడు పి విశ్వనాథరాజు, కార్యదర్శి గిరి గోపాలకృష్ణ, నాయకులు చప్పల శ్రీనివాస్ వై శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు సర్పంచ్ అభ్యర్థిగా భోగం కిరణ్ కుమార్ నామినేషన్ దాఖలు..



కంబదూరు నవంబర్:17(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా భోగం కిరణ్ కుమార్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక నామినేషన్ కేంద్రంలో ఎన్నికల అధికారికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. పంచాయతీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా భోగం కిరణ్ కుమార్ బరిలో నిలవనున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు తనకు మద్దతుగా నిలవాలని కోరారు.కంబదూరు పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ,రహదారుల, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను ప్రస్తావిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని ఓటర్ల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో భోగం కిరణ్ కుమార్ అభ్యర్థిత్వాన్ని బలపరిచిన వైయస్ఆర్సిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అదాలత్!



కౌతాళం నవంబర్ 17 ప్రజా జ్యోతి మంత్రాలయం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 19వ తేదీ గురువారం మంత్రాలయంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, ఆపరేషన్ సబ్‌డివిజన్, మంత్రాలయం వేదికగా ఈ అదాలత్ నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్ మరియు ఆర్థిక సభ్యులుగా శ్రీ జి. మధుసూదనార్, సాంకేతిక సభ్యులుగా శ్రీ వి. జయకృష్ణ, స్వతంత్ర సభ్యురాలిగా శ్రీమతి డబ్బు విజయలక్ష్మి హాజరుకానున్నారు.మంత్రాలయం, కోసిగి, కౌతాళం, పెద్దకడబూరు మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ ప్రత్యేక అదాలత్ ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక (సి.జి.ఆర్.ఎఫ్.) అధికారులు, సిబ్బంది కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతారు.కావున విద్యుత్ వినియోగదారులు ఇప్పటివరకు పరిష్కారం కాని తమ సమస్యలను వ్రాతపూర్వక ఫిర్యాదుల రూపంలో అందజేసి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని అధికారులు కోరారు.

లోకల్ నాన్ లోకల్ కాదు గ్రామ అభివృద్ధి ముఖ్యం





ప్రజా జ్యోతి న్యూస్ దేవనకొండ రిపోర్టర్ (రాఘవేంద్ర). గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత మాది ఈరోజు స్థానిక దేవనకొండ మండలం దేవనకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి అయినటువంటి కట్టా వేణుగోపాలరావు వారి నివాసం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ మరి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నాకు పోటీ చేసే అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషం కానీ గత నాలుగు రోజులుగా కొంతమంది నాయకులు మా గురించి మాట్లాడుతూ మాపై దుష్ప్రచారం చేస్తూ గ్రామంలో ఏవేవో అపోహలు సృష్టిస్తూ మాపై నిందలు వేస్తున్నారు మరి గత కొన్ని రోజులుగా చూసుకుంటే గ్రామంలో ఏ పదవి లేకుండా కూడా మంచి మానవత దృక్పథంతో కొన్ని కార్యక్రమాలు చేస్తూ గ్రామస్తులు మా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను మా సమస్యగా భావించి మరి ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కలిగించారు కనుక ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నందున అది కూడా మా గ్రామ సర్పంచ్కి జనరల్ రావడంతో మేము సర్పంచ్ గా పోటీకి వచ్చాము అంతేకానీ పదవులు అడ్డం పెట్టుకొని అక్రమ సంపాదన సంపాదించుకొని మా కడుపు నింపుకోవాలని మేము రోజు కూడా అనుకోలేదు మరి ఇంత ముందు నాయకులు ఎంతోమంది సర్పంచుగా ఎంపీటీసీగా అలాగే పోటీ చేశారు వాళ్లు కొన్ని రోజులుగా గ్రామానికి సేవ చేశారు మరి మేము కూడా గత 40 సంవత్సరాల నుండి ఇదే గ్రామాలో ఉంటూ మా స్వయం కృషి తో ఎదుగుతూ అన్ని కులాల సామాజిక వర్గాలకు తోడు గా ఉంటూ వివిధ సామాజిక కార్యక్రమాల్లో కూడా పాల్గొట్టు ఈ గ్రామంలో ఉన్నటువంటి వివిధ గుడులకు, బడులకు మరియు వివిధ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటు మా వంతు అభివృద్ధి కి కృషి చేయడం జరిగింది. మేము ఆనాడు ఇక్కడికి వచ్చిన తర్వాత ఎటువంటి సంపాదన ఆశించి రాలేదు కానీ ఇక్కడ ప్రజలే మాకు తోడుగా నిలిచారు కానీ ఈరోజు సభాముఖంగా తెలియజేస్తూ లోకలా నాన్ లోకల్ కాదు గ్రామ అభివృద్ధి ముఖ్యం గ్రామ బాగోగులు ముఖ్యం కష్టకాలంలో కష్ట కాలంలో మాకు అండగా నిలిచిన గ్రామ ప్రజలకు మంచి చేయాలని అనే ఉద్దేశంతోనే ఈ గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని మేము సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేయడం జరుగుతుంది కావున గ్రామ ప్రజలు ఎవరి మాటలు వినకుండా మాపైవస్తున్న విమర్శలను నమ్మకుండా, అభివృద్ధికి మీ తొడ్పాటు కావాలని ఆకాంశిస్తు, మాకు ఒక అవకాశం ఇవ్వాలని ఈ సభా ముఖంగా కోరకుంటున్నాము.ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. బండి గింజల రంగన్న. ఆకుల వీరేష్. జనసేన ఉచిరప్ప.బుసల రామాంజి సరోజినీ. నాయకులు శిలివెరీ శ్రీరాములు. రామాంజిని. ముద్దన సదా శివ రావు. మరియు వార్డ్ మెంబర్స్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మృతి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం



ప్రజా జ్యోతి నందికొట్కూరు నందికొట్కూరు పట్టణంలోని కురువపేటకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఓస్పరి మల్లయ్య గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం కురువపేట యూత్ 3 వ వార్డు ఇంచార్జ్ వెంకటేష్, హరి ద్వారా రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి దృష్టికి వెళ్లింది.దీంతో రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు..నందికొట్కూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ మన్సూర్ అహ్మద్ మృతి చెందిన ఓస్పరి మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం మల్లయ్య కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ షేక్ నాయబ్, సమీవుల్లా, సిపి భాష, శేషన్న, పెద్ద రాజు, బలరాముడు తదితరులు పాల్గొన్నారు.

చింతలచెరువు సర్పంచ్ అభ్యర్థిగా గాజు సీతాలక్ష్మి నామినేషన్ దాఖలు



బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 17 (ప్రజా జ్యోతి) బద్వేల్ మండలం చింతలచెరువు గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థిగా గాజు నాగరాజు సతీమణి గాజు సీతాలక్ష్మి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచేందుకు నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.

పుట్టాయపల్లె సర్పంచ్ అభ్యర్థిగా టీడీపీ బలపరిచిన బైసాని సుభద్ర నామినేషన్



బద్వేల్ రూరల్ నవంబర్ 17 ప్రజా జ్యోతి..... బద్వేల్ మండలం పుట్టాయపల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన టీడీపీ నాయకులు బైసాని సుబ్బిరెడ్డి సతీమణి బైసాని సుభద్ర నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమం లో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఆర్గనైజర్ సెక్రటరీ బైసాని ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుండి వైభవంగా భగవాన్ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాలు



పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో ఉన్న శ్రీ భగవాన్ సత్యసాయి మందిరంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో బాబా వారి 101 వ జయంతి ఉత్సవాలు నేటి నుండి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయని సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ తెలిపారు. తేదీ 18 బుధవారం నుండి 23 వ తేదీ సోమవారం వరకు ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నేడు బుధవారం నాడు ఆధ్యాత్మిక దినోత్సవంలో భాగంగా ఓంకారం సుప్రభాతం నగర సంకీర్తన నిత్యపూజ గోపూజ సామూహిక శ్రీ సత్యసాయి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు ఏవన్మంది ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

లోలుగు పరిసర ప్రాంతాల్లో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

– ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ నిలిపివేత

పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్: 33/11 కేవీ లోలుగు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో అత్యవసర మరమ్మతు పనుల కారణంగా నేడు బుధవారం నాడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి సుధీర్ తెలిపారు.సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ లోలుగు ఇండస్ట్రియల్ ఫీడర్, 11 కేవీ నందివాడ ఫీడర్లకు సంబంధించి దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల మరమ్మతులు, విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు తదితర అత్యవసర పనులు చేపట్టనున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా సబ్ స్టేషన్ పరిధిలో గల లోలుగు, నందివాడ, ఎన్ఎస్పీ అగ్రహారం, బురిడికంచరాం, భగవందసాపేట, కేసుదాసుపురం గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని , ఆయా ప్రాంతాల్లోని



వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు కూడా అంతరాయం కలగనుందన్నారు. ఆయా గ్రామాల వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించి తమకు సహకరించాలని కోరారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అయోడిన్ ఉప్పు, పొగాకు దుష్ప్రభావాలపై అవగాహన





ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయోడిన్ లోపం వల్ల కలిగే వ్యాధులు మరియు పొగాకు వాడకం వల్ల ఎదురయ్యే ప్రాణాంతక అనారోగ్య సమస్యలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సూపరింటెండెంట్ టి. శ్రీరామ్ రెడ్డి హెల్త్ అసిస్టెంట్ వి. బాబ్ జాన్ మాట్లాడుతూ నిత్య జీవితంలో అయోడిన్ ఉప్పును తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను అయోడిన్ లోపిస్తే వచ్చే వ్యాధుల గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. అలాగే పొగాకు మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటి వినియోగం వల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.కళాశాల ప్రిన్సిపాల్ టి. గురుప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించి ఈ విషయాలపై తమ కుటుంబ సభ్యులకు చుట్టు పక్కల వారికి కూడా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వి. కల్పన ఎన్ఎస్ఎస్ పిఓ ఎస్. ఆక్కులన్న పిడి రామకృష్ణ మరియు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

అదుపు తప్పి ఆర్టీసీ బస్సును, ఢీ కొన్న లారీ...తప్పిన ముప్పు



దువ్వూరు,నవంబరు 17 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని కానగూడూరు వద్ద కడప కర్నూల్ జాతీయ రహదారి పై తృటిలో మంగళవారం పెద్ద ప్రమాదం తప్పింది.స్థానికుల వివరాల మేరకు కడప వైపు నుండి కర్నూల్ వెళ్తున్న ట్రేలర్ లారీ కానగూడూరు వద్ద నున్న ఇండేన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్దకు రాగానే లారీ అదుపు తప్పి రోడ్డు రివైడర్ దాటి.ఆళ్లగడ్డ నుండి మైదుకూరు వెళ్తున్న పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు ను ముందు వైపు ఢీ కోనింది.సమయస్ఫూర్తితో బస్సు డ్రైవర్ పక్కనున్న పొలాలోకి బస్సును మల్లించాడు.లారీ కూడా పక్కనున్న పొలాలలోకి వెళ్లి ఆగిపోయింది.ఈ ఘటనను స్థానికులు గమనించి బస్సు దగ్గర కు వెళ్లి అందులోని ప్రయాణికులు ఒక్కొక్కరిని కిందికి దించారు.ఈ ఘటనలో ప్రయాణికులకు ఏమి కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడం వల్ల ప్రయాణికులకు పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.సంఘటన ప్రాంతాన్ని దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు,రవాణా శాఖ అధికారులు పరిశీలించారు.

ఘనవిజయం సాధించిన కూటమి అభ్యర్థులకు ఘన సన్మానం

– ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులను అభినందించిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్ , నియోజకవర్గ పరిశీలకులు ఎరుబోతు రమణారావు



పెనమలూరు , ప్రజాజ్యోతి న్యూస్:ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో కూటమి పార్టీల తరుపున పోటీ చేసి ఘనవిజయం సాధించిన అభ్యర్థులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం పెనమలూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు.పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బోడె ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు, నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు విజయం సాధించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు విజయాన్ని అందించిన ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయం సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణుల నినాదాలు, కార్యకర్తల ఉత్సాహం మధ్య సన్మాన కార్యక్రమం సందడిగా సాగింది. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని విజేతలకు సూచించారు.

పుట్టాయపల్లె సర్పంచ్ అభ్యర్థిగా టీడీపీ బలపరిచిన బైసాని సుభద్ర నామినేషన్



బద్వేల్ రూరల్ నవంబర్ 17 ప్రజా జ్యోతి..... బద్వేల్ మండలం పుట్టాయపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన టీడీపీ నాయకులు బైసాని సుబ్బిరెడ్డి సతీమణి బైసాని సుభద్ర నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమం లో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఆర్గనైజర్ సెక్రటరీ బైసాని ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



గుంతకల్లు నవంబర్ 17 (ప్రజా జ్యోతి): ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టి కంటి ఆంజనేయ స్వామి వారిని మంగళవారం సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఐఏఎస్ మరియు కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. కలెక్టర్కు పూర్ణకుంభంతో ఆలయ ఈఓ మేడేపల్లి విజయరాజు, ప్రధాన అర్చకులు కే. రాఘవాచా ర్యులు, వేద పండితులు, అర్చకులు స్వాగతం పలికారు, శ్రీ స్వామి వారి దర్శనం అనంతరము యాగశాలలో వేద ఆశీర్వాదం అనంతరము, స్వామి వారి శేష శాస్త్రం తీర్థప్రసాదాలు అందజేశారు.

గుమ్మగట్ట కస్తూర్బా స్కూల్లో కలుషిత భోజనం కలకలం

40 మంది బాలికలకు ఫుడ్ పాయిజన్.

ఆర్డీవో వసంత బాబు పి హెచ్ సి లో ఆకస్మిక తనిఖీ.





కళ్యాణదుర్గం ప్రతినిధి శివ:- నవంబర్ 17,2026,(ప్రజా జ్యోతి న్యూస్.)గుమ్మగట్ట మండలంలో సోమవారం ఉదయం తీవ్ర కలకలం చోటుచేసుకుంది.మండలంలోని కస్తూరీ బా గాంధీ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న దాదాపు 40 మంది బాలికలు ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. భోజనం చేసిన కొద్దిసేపటికే బాలికలకు వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి మొదలైంది.దీంతో పాఠశాలలో ఆందోళన నెలకొంది. వెంటనే స్పందించిన సిబ్బంది తీవ్రంగా అస్వస్థతకు గురైన 10 మంది బాలికలను గుమ్మగట్ట పిహెచ్ సి కు తరలించారు. అక్కడ వైద్యులు మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం బాలికల ఆరోగ్యం నిలకడగా ఉందని, భయపడాల్సిన అవసరం లేదని వైద్యులు తెలిపారు. విషయం తెలియగానే కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు హుటాహుటిన గుమ్మగట్టకు చేరుకున్నారు. ముందుగా పి హెచ్ సి కు వెళ్లి బాలికలను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలను సందర్శించి ,వంటశాల, ఆహార పదార్థాలు, నీటి నాణ్యతను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఫుడ్ పాయిజన్ కు గల కారణాలపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నట్లు ఆర్డీవో వసంత బాబు తెలిపారు. ఆహార నాణ్యతలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ ఘటనతో తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.పాఠశాలల్లో ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

భార్య వదినపై హత్యాయత్నం కేసులో పదేళ్ల కఠిన కారాగార శిక్ష,రెండు కేసుల్లో రూ.20 వేల జరిమానా విధించిన రామచంద్రపురం 13వ అదనపు జిల్లా కోర్టు.

రామచంద్రపురం, నవంబర్ 17(ప్రజాజ్యోతి):భార్యను కాపురానికి పంపించకపోవడాన్ని కారణంగా చూపుతూ భార్యతో పాటు అత్తమామలను హత్య చేసి, మరో మహిళపై హత్యాయత్నానికి పాల్పడిన కేసులో నిందితుడు అంబటి కృష్ణరాజుకు న్యాయస్థానం కఠిన శిక్షలు విధించింది. మూడు హత్యలకు సంబంధించిన కేసులో జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా, భార్య వదినపై హత్యాయత్నం చేసిన కేసులో పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు మరో రూ.10 వేల జరిమానా విధిస్తూ రామచంద్రపురం 13వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి బి.హెచ్.వి. లక్ష్మీకుమారి మంగళవారం తీర్పు వెలువరించారు.

కేసు పూర్వాపరాలు..

పోలీసుల దర్యాప్తు, కోర్టులో సమర్పించిన వివరాల ప్రకారం.. నిందితుడు అంబటి కృష్ణరాజు తన భార్య అంబటి ప్రేమవతిని కాపురానికి పంపకపోతే ఆమెతో పాటు అత్తమామలైన బద్దా అబ్బాయి, బద్దా కమలను హత్య చేస్తానని గతంలో బెదిరించినట్లు కేసులో పేర్కొన్నారు.ఈ క్రమంలో 2013 ఆగస్టు 12, 13 తేదీల మధ్య అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో కేశవరంలోని శ్రీ వెంకటలక్ష్మి రైస్ మిల్లు ఆవరణలోని మకాం షెడ్‌లో నిద్రిస్తున్న భార్య, అత్తమామల తలలపై ఇనుప రాడ్‌తో బలంగా కొట్టి హత్య చేసినట్లు అభియోగాలు నమోదయ్యాయి. అనంతరం భార్య పక్కనే నిద్రిస్తున్న ఆమె అన్నయ్య భార్యపై కూడా అదే ఇనుప రాడ్‌తో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆమె మరణించిందని భావించిన నిందితుడు, అక్కడే ఉన్న తన కుమారుడిని తీసుకెళ్లి తల్లిదండ్రుల వద్ద విడిచిపెట్టి పరారైనట్లు దర్యాప్తులో వెల్లడైంది. తీవ్రంగా గాయపడిన బాధితురాలు ఆసుపత్రిలో చికిత్స పొందడంతో ప్రాణాలతో బయటపడింది.

పోలీసుల దర్యాప్తు.. న్యాయస్థానంలో విచారణ..

ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పటి ఆలమూరు/సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్. లక్ష్మణస్వామి కేసు నమోదు చేశారు. అప్పటి సీఐ పి.వి. రమణ దర్యాప్తు చేపట్టి సాక్షులను విచారించడంతో పాటు నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. అనంతరం దర్యాప్తు పూర్తిచేసి సంబంధిత అభియోగాలతో ఛార్జిషీట్ దాఖలు చేశారు.

న్యాయస్థానంలో విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన అనంతరం నిందితుడిపై నమోదైన నేరాలు రుజువైనట్లు న్యాయమూర్తి నిర్ధారించారు. దీంతో మూడు హత్యలకు సంబంధించిన కేసులో జీవితకాల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేల జరిమానా, హత్యాయత్నం కేసులో పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించారు.

ప్రాసిక్యూషన్ తరఫున వాదనలు..

బాధితుల తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సునీల్ కుమార్ న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. కోర్టు లైజన్ హెడ్ కానిస్టేబుల్ కె.వి. రావు, మండపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సతీష్ సాక్షులను న్యాయస్థానంలో హాజరుపరిచేందుకు సహకరించారు. కేసు దర్యాప్తు, పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించిన మండపేట రూరల్ సీఐ పి. దొరరాజును ఉన్నతాధికారులు అభినందించారు.



ఎనుముల దొడ్డి టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా బోయ సన్నప్ప నామినేషన్ దాఖలు





గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా - బోయ సన్నప్ప.

కళ్యాణదుర్గం ప్రతినిధి శివ:- నవంబర్ 17,2026,(ప్రజా జ్యోతి న్యూస్.)పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎనుముల దొడ్డి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జోరు పెరిగింది.గ్రామ అభివృద్ధికి,ప్రజా సేవకే అంకితమైన నాయకుడు,అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి బోయ సన్నప్ప తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. సన్నప్ప నామినేషన్ తో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.నామినేషన్ కార్యక్రమానికి గ్రామంలోని యువత, మహిళలు, రైతులు, పెద్దలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు డప్పు వాయిద్యాల, పూలమాలలతో సన్నప్ప కు ఘన స్వాగతం పలికారు. గ్రామం మొత్తం సైకిల్ నినాదాలతో అందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి పసుపు సైన్యంతో ర్యాలీ ను నిర్వహించి తమ మద్దతు తెలిపారు. ఈ క్రమంలో గ్రామాన్ని అభివృద్ధి చేసేది మాటలతో కాదు,చేతలతో చేసి చూపిస్తారు అని గ్రామస్తులు అంటున్నారు.గతంలో ఎన్నో సేవా కార్యక్రమాల్లో ముందుండి,కష్టంలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలిచిన సన్నప్ప నిజమైన నాయకుడని ప్రజలు బలంగా నమ్ముతున్నారు.అదే విధంగా సన్నప్ప వివరిస్తూ నాకు పదవి కావాలని కాదు మన గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే తపనతో పోటీ చేస్తున్నానని అందరి ఆశీర్వాదంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని హామీ ఇచ్చారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పేదలకు ఇళ్లు, యువతకు ఉపాధి ఇవన్నీ తమ ప్రధాన లక్ష్యాలని సన్నప్ప ప్రకటించారు.గ్రామ ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి బోయ సన్నప్ప గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు.

ఈరన్న స్వామికి 3 కిలోల వెండి విరాళం!

:-భక్తితో భారీ విరాళం అందజేసిన కోడుమూరు డాక్టర్ సిద్ధార్థ



కౌతాళం, నవంబర్ 17 ప్రజా జ్యోతి శ్రీ లక్ష్మీ నరసింహ ఈరన్న స్వామివారికి కర్నూలు జిల్లా కోడుమూరుకు చెందిన డాక్టర్ సిద్ధార్థ 3 కిలోల వెండిని భక్తిశ్రద్ధలతో విరాళంగా అందజేశారు.

దాతకు దేవస్థానం ఘన సత్కారం.. ప్రత్యేక దర్శనం

వెండిని విరాళంగా అందజేసిన డాక్టర్ సిద్ధార్థకు దేవస్థానం అధికారులు శ్రీ స్వామివారి శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, బాండ్ పేపర్ అందజేసి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా దాతకు దేవస్థానం తరఫున గౌరవ మర్యాదలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పర్యవేక్షకులు కె. వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్లు జి. కిరణ్ కుమార్, జి. విజయకుమార్, జూనియర్ అసిస్టెంట్లు వి.కుమారయ్య, జె. వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.స్వామివారిపై భక్తితో 3 కిలోల వెండిని విరాళంగా అందజేసిన డాక్టర్ సిద్ధార్థ సేవాభావాన్ని దేవస్థానం అధికారులు అభినందించారు.

షేక్ అర్షియా నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ



పోరుమామిళ్ల 17 నవంబర్ (ప్రజా జ్యోతి ప్రతినిధి) పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి షేక్ అర్షియా నామినేషన్ కార్యక్రమానికి ప్రజలు, అభిమానులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుండి పంచాయతీ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ ర్యాలీ జనసందోహంతో కిక్కిరిసిపోయింది.ఈ కార్యక్రమంలో ఎన్నికల సారథి దేవసాని ఆదిత్య రెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎమ్మెల్సీ డి.సి. గోవింద రెడ్డి, మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ కోఆర్డినేటర్ కల్లూరు రమణారెడ్డి, రాష్ట్ర వైద్య విభాగం కార్యదర్శి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పార్టీ మండల అధ్యక్షుడు సి.ఎం. భాషాతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు అభిమానులు షేక్ అర్షియా వెంట నడిచి పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఆమె నామినేషన్ దాఖలు చేయించారు.నామినేషన్ అనంతరం ఎమ్మెల్సీ డి.సి. గోవింద రెడ్డి మాట్లాడుతూ... “షేక్ అర్షియా విజయం తథ్యం. కార్యకర్తలు, అభిమానులు అందరూ అర్షియా గెలుపే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగాలి. ఆమె గెలిచిన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాము” అని అన్నారు.కావున పోరుమామిళ్ల గ్రామ పంచాయతీ ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును షేక్ అర్షియాకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, తద్వారా పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ధన్వంతరి జయంతికి అధికారిక హోదా,సీఎం దృష్టికి తీసుకెళ్తా - ఎమ్మెల్యే సురేంద్ర బాబు.

నాయిబ్రాహ్మణుల కళ్యాణ మంటపానికి ప్రత్యేక స్థలాన్ని ఇస్తా అంటున్న ఎమ్మెల్యే.
కార్పొరేట్ స్థాయి సెలూన్లకు పూర్తి సహకారం.





కళ్యాణదుర్గం ప్రతినిధి శివ:-నవంబర్ 17,2026,(ప్రజా జ్యోతి న్యూస్.) నేడు కళ్యాణ దుర్గం పట్టణంలోని టీ కూడలిలో జరిగిన ధన్వంతరి జయంతి మహోత్సవ వేడుకలకు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఉప్పటూరి బాల గురుస్వామి,రాష్ట్ర నాయకులతో కలిసి ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు.నాయిబ్రాహ్మణులకు ఎల్లప్పుడూ అన్ని విధాలుగా అండగా ఉంటానని,వారు ఆర్థికంగా ఎదగడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే రాష్ట్రంలోని ప్రతి ఆలయ కమిటీలో నాయి బ్రాహ్మణులకు స్థానం కల్పించారని గుర్తుచేశారు.ప్రధాని నరేంద్ర మోడీ గారి సహకారంతో,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు,మంత్రి నారా లోకేష్ గారు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని,అందుకు నాయి బ్రాహ్మణులు కూడా తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని కోరారు.కార్పొరేట్ స్థాయిలో సెలూన్లు ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ధన్వంతరి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.అలాగే కళ్యాణదుర్గంలో నాయి బ్రాహ్మణులకు కళ్యాణమండపం కోసం స్థలాన్ని కేటాయించేందుకు ఎన్నికల తరువాత కలెక్టర్ మరియు ఆర్డీఓ గారితో చర్చించి కేటాయించేలా చూస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధికి తోడుగా ఉండండి మీకు తోడుగా నేనుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

బోరంపల్లిలో టీడీపీకి బిగ్ షాక్ వైసీపీలోకి భారీ చేరికలు

40 ఏళ్ల నమ్మకాన్ని వదిలి రంగయ్య సమక్షంలో వైసీపీలోకి చేరికలు.



కళ్యాణదుర్గం ప్రతినిధి శివ:- నవంబర్ 17, 2026, (ప్రజా జ్యోతి న్యూస్.) నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మండలంలోని బోరంపల్లి గ్రామంలో టీడీపీ ఆవిర్భావం నుంచి దాదాపు 40 సంవత్సరాలుగా టీడీపీనే నమ్ముకుని పనిచేసిన పలు కుటుంబాలు ఒక్కసారిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య సమక్షంలో టీడీపీ సీనియర్ నాయకులు ముదెప్పగారి కురుబ ఉమేష్,బుల్లి గుండ్ల పరంధామ, బులిగుండ్ల వేణు,బోయ మాదక్క గారి రాయుడులు తమ అనుచరులతో కలిసి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా చేరిన నాయకులు మాట్లాడుతూ,ఎంతో కాలంగా టీడీపీలో ఉన్నా తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో పథకాలు నేరుగా ఇంటికి వచ్చేవని, కానీ టీడీపీ ప్రభుత్వంలో పథకాలు కావాలంటే టీడీపీ నాయకుల ఇళ్ల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు.జగనన్న నాయకత్వం పై, సమన్వయ కర్త రంగయ్య ఆధ్వర్యంలోనే పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.వైసీపీలో చేరిన నాయకులకు సమన్వయకర్త తలారి రంగయ్య పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ గౌరవం ఉంటుందని భరోసా ఇచ్చారు.ప్రజలకు పనిచేసే నాయకులు కావాలని,కంపెనీలకు ఉపయోగపడే నాయకులు అవసరం లేదని విమర్శించారు.టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో ఉన్న సీనియర్ నేతలు వైసీపీలో చేరడం బోరంపల్లితో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, దొడగట్ట మురళి, మండల కన్వీనర్ సూర్యనారాయణ, బోరంపల్లి నాయకులు అంజన రెడ్డి, బలరాం కృష్ణారెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, చరణ్ రెడ్డి,వరుణ్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, హరికృష్ణ, ఆదినారాయణ రెడ్డి, లింగప్ప గారి మల్లయ్య,లింగప్ప గారి రామాంజనేయులు, లింగప్ప గారి ఆంజనేయులు,సర్పంచ్ అభ్యర్థి రామాంజనేయులు, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

గరుడాపురంలో యువ సంచలనం, స్వతంత్ర అభ్యర్థిగా మనోజ్ నామినేషన్.

ఏ పార్టీ ఒత్తిడి లేదు... కేవలం గ్రామ ప్రజల ఆకాంక్షే అజెండా...!

గరుడాపురం గ్రామ పెద్దల ఆశీస్సులతో,స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మనోజ్.



కళ్యాణదుర్గం ప్రతినిధి శివ:-నవంబర్ 17,2026,(ప్రజా జ్యోతి న్యూస్.) కళ్యాణదుర్గం పరిధిలో గల గరుడాపురం పంచాయతీ రాజకీయాల్లో యువ సంచలనం మొదలైంది.గ్రామ యువత, పెద్దల ఆశీస్సులతో యువ నాయకుడు కుర్రపల్లి మనోజ్ స్వతంత్ర (ఇండిపెండెంట్) సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ, గరుడాపురం పంచాయతీ గ్రామ పెద్దలకు, అక్కాచెల్లెళ్లకు అన్నదమ్ములకు మరియు యువతకు నా హృదయపూర్వక నమస్కారాలు.మన గరుడాపురం పంచాయతీ అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలవాలన్నదే నా ఏకైక లక్ష్యం. ఏ పార్టీ ఒత్తిడి లేకుండా,కేవలం గరుడాపురం పంచాయతీ ప్రజల ఆకాంక్షలే అజెండాగా,మీ అందరి ఆశీస్సులతో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను అని తెలిపారు.నా సంకల్పం గరుడాపురం పంచాయతీ అభివృద్ధని,పార్టీలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉండే సర్పంచ్ మరియు యువతకు ఉపాధి, గ్రామంలో మౌలిక వసతులు,ప్రతి ఇంటికి తాగునీరు, రోడ్లు,వీధి దీపాలు, పెద్దలకు గౌరవం,మహిళలకు భద్రత,యువతకు భవిష్యత్తు అందించే వ్యక్తి మనోజ్ నామినేషన్ సందర్భంగా గ్రామ ప్రజలు,యువత భారీగా తరలివచ్చి మనోజ్ సంఘీభావం తెలిపారు.గ్రామంలో ఎక్కడ చూసినా మనోజ్... మనోజ్...అనే నినాదాలే మారుమోగాయి. గరుడాపురం గెలుపు...మనోజ్ గెలుపు అనే విధంగా నామినేషన్ కార్యక్రమంలో మారుమోగాయి. ఇది ఇలా వుండగా యువతకు ఒక్క అవకాశం కల్పిస్తే నేటి యువతకు రేపటి యువతకు భవిష్యత్తు కోసం తమ వంతుగా రాజకీయ రంగాల్లో గ్రామాలను అభివృద్ధి భాటలో ముందుకు తీసుకెళ్తారని స్థానికుల్లో చర్చనీయ అంశంగా మారింది.

15 ఏళ్ల ట్రాఫిక్ సమస్యకు తెర.. రైల్వే భూముల అప్పగింత పూర్తి

కొత్తగూడెం : పట్టణ ప్రజలను ఏళ్లుగా వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కీలక ముందడుగు పడింది. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుంచి హేమచంద్రాపురం వెళ్లే ప్రధాన రహదారి విస్తరణకు అవసరమైన రైల్వే భూములను రెవెన్యూ శాఖకు అప్పగించే ప్రక్రియ పూర్తయింది. సుమారు 15 నుంచి 16 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్య పరిష్కారానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోగా, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమన్వయ సహకారం అందించారు. మంగళవారం రైల్వే స్టేషన్ వద్ద ఎంపీ సమక్షంలో భూముల అప్పగింత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కొత్తగూడెం పర్యటనకు వచ్చిన సమయంలో స్థానికులు హేమచంద్రాపురం రోడ్డు విస్తరణ సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అప్పటి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారంతో భూముల సర్వే, మార్కెట్ విలువ నిర్ధారణ, ప్రతిపాదనల రూపకల్పన చేపట్టినట్లు వివరించారు. దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులతో చర్చలు జరిపి భూముల మార్పిడికి అంగీకారం సాధించినట్లు పేర్కొన్నారు. భూముల మార్పిడిలో భాగంగా కొత్తగూడెంలో రైల్వే శాఖకు చెందిన సుమారు 5,500 చదరపు గజాల భూమిని రోడ్డు విస్తరణ కోసం రెవెన్యూ శాఖకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. దీనికి ప్రతిగా ఖమ్మం పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సుమారు 4,500 చదరపు గజాల భూమిని రైల్వే శాఖకు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సహకారంతో ప్రభుత్వ అనుమతులు, భూముల మార్పిడి ప్రక్రియ ముందుకు సాగిందన్నారు. మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ.. హేమచంద్రాపురం రోడ్డు విస్తరణ పట్టణ ప్రజల చిరకాల ఆకాంక్ష అని పేర్కొన్నారు. భూముల



సమస్య పరిష్కారమైన నేపథ్యంలో త్వరలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే సుమారు కోటి రూపాయలతో సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టినట్లు వివరించారు. కొత్తగూడెం పట్టణంలో రైల్వే లైన్‌కు ఈ వైపున ఉన్న ఐదు ప్రధాన రహదారులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. సూర్య ప్యాలెస్ నుంచి ఎస్పీ కార్యాలయం వరకు, గణేష్ టెంపుల్ నుంచి ప్రగతి వన్ నగర్ వరకు రహదారుల విస్తరణ, ఆధునిక లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పట్టణాన్ని మెరుగైన మౌలిక సదుపాయాలతో ఆధునిక వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ పేరును కొత్తగూడెంగా మార్చేందుకు కూడా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీఓ మధు, తహసీల్దార్ పుల్లయ్య, రైల్వే రీజినల్ ఇంజనీర్ శశాంక్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రసన్న కుమారి, సీపీఐ నాయకులు సబీర్ పాషా, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బేతంచెర్ల ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికకు 19న ముహూర్తం

ముందుగా ఎంపీటీసీల ప్రమాణ స్వీకారం..

అనంతరం కో-ఆప్టెడ్ సభ్యుని ఎన్నిక

బేతంచెర్ల:నవంబర్17,(ప్రజా జ్యోతి)బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ నూతన పాలకవర్గం కొలువుదీరనుంది. ఈ నెల 19వ తేదీన ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నిక నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఎంపీడీవో పజుల్ రహిమాన్ వివరాలు వెల్లడించారు.19వ తేదీ ఉదయం 10 గంటలలోపు ఎంపీపీ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారికి అభ్యర్థులు లేదా వారి ప్రతిపాదకులు నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నామినేషన్ల పరిశీలన నిర్వహించి, అర్హులైన అభ్యర్థుల జాబితాను మధ్యాహ్నం 12 గంటలకు నోటీసు బోర్డులో ప్రదర్శిస్తారు. పోటీ నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులు మధ్యాహ్నం ఒంటి గంటలోపు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు.అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు మండల పరిషత్ సమావేశ భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులతో ప్రిసైడింగ్ అధికారి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ప్రమాణ స్వీకారం పూర్తయిన వెంటనే కో-ఆప్టెడ్ సభ్యుని ఎన్నిక చేపడతారు. అనంతరం ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నిక ప్రక్రియను నిర్వహించనున్నారు. దీంతో బేతంచెర్ల మండల పరిషత్ నూతన పాలకవర్గం ఏర్పాటు కానుంది.

ముధోల్‌లో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు..

హైదరాబాద్ : ముధోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ బలం చేకూరింది. వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో, పార్టీ సీనియర్ నాయకురాలు రమాదేవి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. బీఆర్ఎస్ లో చేరిన వారిలో పదికొండు మంది సర్పంచులు నలుగురు ఉప సర్పంచులు వున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్ హామీలను చెత్తబుట్టలో వేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

వికారాబాద్

పట్టణ కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మెన్యూ పోస్టో విడుదల చేసి 3 సంవత్సరాలు పూర్తి చేసి నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మధ్యపెట్టి ప్రజలకు కావలసిన ఏ ఒక్క హామీ కూడా అమలుచేయకుండా తెలంగాణ ప్రజలకు కావలసిన పథకాలు కానీ రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, పెన్షన్లు, ఇలా ఎన్నో అడ్డగోలు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 3 సంవత్సరాలు పూర్తి చేసుకొని ఒక్క పనికూడా చేయకుండా ఇప్పటికీ బి ఆర్ ఎస్ హయంలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. వికారాబాద్ సొంత జిల్లా కేంద్రంనుండి సీఎం, స్పీకర్ ఉండి కూడా ఎలాంటి అభివృద్ధి చేయకపోవడం సిగ్గుచేటు అని తెలిపారు. మళ్ళీ మీరు ప్రజల దగ్గరకు ఎలా వెళ్ళి ఓట్లు అడుగుతారు మీ కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లోకి రానిచే పరిస్థితి లేదంటున్నారు.

రూఫ్ పున: ప్రారంభం పథకం అమలు

హైదరాబాద్ : గతంలో వివిధ కారణాలతో మధ్యలోనే ఆగిపోయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'రూఫ్ పునఃప్రారంభం' అనే ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా చేపట్టిన ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు గెజిటెడ్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు.రాష్ట్రంలో 2006 నుంచి 2013 మధ్య మంజూరైన పాత ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాల కింద సుమారు 4.52 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిలిచిపోయినట్లు అధికారులు గతంలోనే గుర్తించారు. అలాగే, 2023లో గృహలక్ష్మి పథకం కింద ప్రారంభమైన మరో 9,741 ఇళ్ల పనులు కూడా మధ్యలోనే ఆగిపోయాయి. ప్రస్తుతం వీటిలో చాలా ఇళ్లు పునాదులు, గోడల దశలో ఉండగా, మరికొన్నింటికి రేకులు లేదా రాతి పలకలతో తాత్కాలిక పైకప్పులు వేసుకున్నారు.ఇలాంటి ఇళ్లకు ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో భాగంగా శాశ్వత శ్లాబ్ వేసుకుని నిర్మాణం పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందుకోసం గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున మొత్తం 48,590 ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించి, రూ. 1,400 కోట్ల నిధులను కేటాయించింది. ఈ పథకం కింద ఎంపికైన ప్రతి లబ్ధిదారుడికి రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందనుంది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 48 వేల మంది లబ్ధిదారులను గుర్తించాల్సి ఉండగా, ఇప్పటి వరకు అధికారులు 24,298 ఇళ్ల వద్దకు వెళ్లి సర్వే పూర్తి చేశారు. ఇందులో 6,198 మందిని అర్హులుగా తేల్చి జాబితాను సిద్ధం చేశారు. మిగిలిన దరఖాస్తులు అనుమతుల కోసం వివిధ దశల్లో ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల, వికారాబాద్, మెదక్, వరంగల్ జిల్లాల్లో లబ్ధిదారులు అధిక సంఖ్యలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సూర్యాపేట, సంగారెడ్డి, పెద్దపల్లి, జనగామ జిల్లాల్లో ఇప్పటివరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ కొలిక్కి రాలేదు.

అవినీతికి పాల్పడితే వేటే..

పోలీసు సిబ్బందికి కొత్త సీపీ మహేశ్ భగవత్ స్ట్రాంగ్ వార్నింగ్

హైదరాబాద్ : హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేశ్ మురళీధర్ భగవత్, పోలీస్ శాఖలో ప్రక్షాళనకు నడుం బిగించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని గట్టి హెచ్చరికలు జారీ చేశారు. శాఖాపరమైన చర్యలతో పాటు, నేరం తీవ్రతను బట్టి క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇటీవల కొందరు పోలీసు అధికారులు లంచం, బెదిరింపుల కేసుల్లో చిక్కుకున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.అవినీతి, అక్రమ నిర్బంధాలు, భూవివాదాలు వంటి సివిల్ అంశాలలో పోలీసుల జోక్యంపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని అనుసరిస్తామని మహేశ్ భగవత్ తెలిపారు. తమ స్పెషల్ బ్రాంచ్ బృందాలు ఇలాంటి కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతాయని చెప్పారు. ఎవరైనా అధికారి తప్పుగా ప్రవర్తిస్తే, బాధితులు నేరుగా జోనల్ హెడ్స్‌కు ఫిర్యాదు చేయవచ్చని, ఆరోపణలు రుజువైతే సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇటీవల అన్ని జోన్ల ఉన్నతాధికారులు, ఎస్‌హెచ్‌వోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక ఆదేశాలు ఇచ్చారు. వృద్ధులు, మహిళలు, చిన్నారుల భద్రత, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోలీసులు 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అవినీతి, అత్యాచారం, బెదిరింపుల ఆరోపణలపై ఏసీబీకి చిక్కిన పోలీసు సిబ్బంది రికార్డులను కూడా ఆయన సమీక్షించినట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు.పోలీసులు స్టేషన్లకే పరిమితం కాకుండా, తమ పరిధిలోని ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని భగవత్ ఆదేశించారు. ముఖ్యంగా సాయంత్రం నుంచి రాత్రి వరకు సున్నితమైన ప్రాంతాల్లో గస్తీని బలోపేతం చేయాలని సూచించారు. ఉదయం పూట గస్తీ పనితీరును సమీక్షించి, ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని పెట్రోలింగ్ పెంచాల్సిన ప్రాంతాలను గుర్తించాలని తెలిపారు. ఇటీవల కమిషనరేట్ పరిధి శంషాబాద్, రాజేంద్రనగర్ వరకు విస్తరించడంతో బాధ్యతలు కూడా పెరిగాయని, సిబ్బంది కొరతను అధిగమించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని సీపీ పేర్కొన్నారు. వ్యవస్థీకృత నేరాలు, ముఠా కక్షలను నివారించేందుకు త్వరలోనే 'ప్రిజనర్-రిలీజ్ మానిటరింగ్ మెకానిజం'ను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. విడుదలైన ఖైదీల సమాచారాన్ని ఎ-నాఖంఖీఐ, అఖుఔూ వ్యవస్థలతో అనుసంధానం చేసి వారిపై నిఘా ఉంచుతామన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, పెండింగ్ చలాన్ల క్లియరెన్స్ ప్రక్రియను సులభతరం చేయడంపై కూడా ట్రాఫిక్ అధికారులతో ఆయన చర్చించారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన భగవత్, అన్ని విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని పోలీసింగ్‌ను మరింత మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు

చాలా ఇష్టంతో ‘బిజిలీ’గా చేశా : రుహానీ శర్మ

ఆకాశంలో ఒక తార సినిమా కథకు తాను పర్సనల్ గా బాగా కనెక్ట్ అయ్యానని చెప్పారు హీరోయిన్ రుహానీ శర్మ. ఈ చిత్రంలో ఆమె బిజిలీ అనే పాత్రలో నటిస్తున్నారు. దుల్కర్ సల్మాన్, సాత్విక వీరవల్లి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని లైట్‌బాక్స్ మీడియా ఆధ్వర్యంలో సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మించగా, స్వప్న సినిమా, గీతా ఆర్ట్స్ సమర్పిస్తున్నారు. ఈ నెల 20 ఆకాశంలో ఒకతార సినిమా రిలీజ్ కు రాబోతోంది. రీసెంట్ గా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో రుహానీ శర్మ స్పీచ్ స్పెషల్ అట్రాక్షన్ గా మారింది. హీరోయిన్ రుహానీ శర్మ మాట్లాడుతూ – ఆకాశంలో ఒక తార సినిమా కథకు నేను పర్సనల్ గా బాగా కనెక్ట్ అయ్యాను. ఈ కథలో అమ్మాయిలాగే నేను కూడా హిమాచల్ ప్రదేశ్ లోని ఒక ఊరి నుంచి వచ్చాను. నేను హీరోయిన్ గా మారి ఇలాంటి వేదిక మీద నిలబడి మాట్లాడతానని ఎవరైనా అప్పుడు చెప్పి ఉంటే నమ్మేదాన్ని కాదు. పరిస్థితుల కారణంగా మన కలల్ని చిన్నవి చేసుకోకూడదు. ఈ చిత్రంలో బిజిలీ అనే పాత్రలో నటిస్తున్నాను. ఈ క్యారెక్టర్ ను చాలా ఇష్టపడి చేశాను. క్యారెక్టర్ నిడివి ఎంత ఉంది అనేకంటే ఆ పాత్ర కథలో ఎంత కీలకంగా ఉందనేది చూసుకుంటాను. అందుకే ఈ రోల్ చేశాను. మీరంతా మా మూవీని, నా పర్ ఫార్మెన్స్ ను ఇష్టపడతారని నమ్ముతున్నాను’అన్నారు.



సినీ ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్.. రమ్యకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు



చిత్రపరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ ఉందనే చర్చ ఎప్పటి నుంచో నడుస్తోంది. దీనిపై కొంతమంది తారలు బహిరంగంగా స్పందించారు కూడా. కొంతమంది తమకు అలాంటి పరిస్థితులు ఎదురుకాలేదని చెప్తే..మరికొంతమంది మాత్రం క్యాస్టింగ్ కౌచ్ ఉందని చెబుతూ..తమకు ఎదురైన చేదు అనుభవాలను పంచుకున్నారు. తాజాగా దీనిపై సీనియర్ నటి రమ్యకృష్ణ కూడా స్పందించింది. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. ‘క్యాస్టింగ్ కౌచ్ అనేది అప్పుడూ ఉంది. ఇప్పుడూ కొనసాగుతుంది. భవిష్యత్తులోనూ కొనసాగుతుంది. ఈ విషయంలో నో చెప్పడానికి వీల్లేదు. దానికి ఓకే చెప్పాలా? నో చెప్పాలా? అనేది నీ చేతుల్లో ఉంది. బలవంతంగా, తప్పనిసరి పరిస్థితుల్లోనో లేదంటే ఇష్టపూర్వకంగానే ఇది జరగొచ్చు. మా ప్రొఫెషన్ గ్లామర్ ప్రపంచం చుట్టూ తిరుగుతుంటుంది.. ప్రజలు మా గురించి ఎక్కువగా మాట్లాడుకుంటారు. కానీ బయట చాలా చోట్ల జరుగుతోంది. అన్ని డిపార్ట్‌మెంట్స్‌లోనూ, అన్ని రంగాల్లోనూ ఇది ఉంది. ప్రస్తుతం ఆడ, మగ తేడా లేకుండా జరుగుతోంది’ అని రమ్యకృష్ణ చెప్పుకొచ్చింది. రమ్యకృష్ణ సినీ కెరీర్ విషయానికొస్తే..80, 90 దశకాలలో దక్షిణాదిలో అగ్రనటిగా వెలుగొందారు. చిరంజీవి, నాగార్జున,వెంకటేష్, రజనీకాంత్ ఇలా ఎంతో మంది స్టార్ హీరోలతో కలిసి పని చేశారు. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధన్యమున్న రోల్స్‌తో అలరించారు. 40 ఏళ్ల కెరీర్‌లో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషలలో వందలాది చిత్రాల్లో నటించారు. పెళ్లి తర్వాత కూడా నటిగా కొనసాగారు. ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా బిజీ అయిపోయారు.

ఓటీటీలోకి ప్రశాంత్ నీల్ హారర్ థ్రిల్లర్ ‘418’.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే!



సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పణలో, టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై తెరకెక్కిన సరికొత్త భయానక హారర్ థ్రిల్లర్ చిత్రం ‘418’. కీర్తన్ నాదగౌడ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా అక్టోబర్ 23న థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను భయాందోళనకు గురిచేసింది. బిగ్ స్క్రీన్ పై ఈ సరికొత్త అనుభూతిని మిస్ అయిన హారర్ మూవీ ప్రియుల కోసం ప్రముఖ డిజిటల్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ గుడ్ న్యూస్ చెప్పింది. థియేట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే ఓటీటీలోకి అడుగుపెట్టడానికి సిద్ధమైంది. నవంబర్ 19 నుంచి ఈ హారర్ థ్రిల్లర్ నెట్‌ఫ్లిక్స్‌లో అధికారికంగా స్ట్రీమింగ్ కానుంది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో పాన్-ఇండియా లెవెల్‌లో ఐదు ప్రధాన భాషల్లో ఈ చిత్రం డిజిటల్ ప్రేక్షకులను అలరించనుంది. చైత్ర జె ఆచార్, సూర్య రాజ్, చరణ్ లక్కరాజు తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి వెంకీ జీజీ సంగీతం అందించగా, ప్రశాంత్ నీల్ ప్రెజెన్స్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. కథ విషయానికి వస్తే.. సిటీకి దూరంగా ఉండే ఓ మెడికల్ కాలేజీ హాస్టల్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఏళ్ల తరబడి మూసి ఉన్న ఆ హాస్టల్‌ను తిరిగి తెరిచినా, అందులోని ‘418’ నంబర్ గది మాత్రం అలాగే లాక్ చేయబడి ఉంటుంది. ఆ గది చుట్టూ అల్లుకున్న అతీంద్రియ శక్తులు, భయానక వాతావరణం, వివేక్ అనే విద్యార్థికి ఎదురయ్యే ఊహించని షాకింగ్ పరిణామాలు ప్రేక్షకులను సీట్లో కూర్చోనివ్వకుండా భయపెడతాయి. థియేటర్లలో ప్రేక్షకులను వణికించిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

వన్ మోర్ ఛాన్స్.. కాల్పుల ఘటన తర్వాత రీఎంట్రీ ఇచ్చిన టైగర్ ష్రాఫ్!



ముంబైలోని జుహులో తన కారుపై జరిగిన కాల్పుల ఘటన నుంచి తృటిలో తప్పించుకున్న బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ ఎట్టకేలకు సోషల్ మీడియాలోకి రీఎంట్రీ ఇచ్చారు. నుష్రత్ భరూచాతో కలిసి నటిస్తున్న తన కొత్త మ్యూజిక్ సింగిల్ టీజర్‌ను ఆయన అభిమానులతో పంచుకున్నారు. అయితే, ఈ పోస్ట్‌కు ఆయన పెట్టిన “వన్ మోర్ ఛాన్స్, వన్ మోర్ డాన్స్” అనే క్యాప్షన్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అక్టోబర్ 18న జరిగిన కాల్పుల ఘటన తర్వాత, ఆయన చేసిన ఈ పోస్ట్ జీవితంపై మరో అవకాశం అనే అర్థాన్ని ఇస్తోందంటూ నెటిజన్లు చర్చించుకుంటున్నారు. గత నెల అక్టోబర్ 18న సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఫుట్‌బాల్ ప్రాక్టీస్ ముగించుకుని కారులో వస్తున్న టైగర్ ష్రాఫ్ లక్ష్యంగా దుండగులు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో టైగర్ ప్రాణాలతో బయటపడినప్పటికీ, ఆయన డ్రైవర్ మరియు ఒక వ్యక్తి గాయపడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా దర్యాప్తు చేపట్టి, నవంబర్ 15 నాటికి సుమారు 14 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ తీవ్రమైన ఘటన తర్వాత సోషల్ మీడియాకు దూరంగా ఉన్న టైగర్ ష్రాఫ్, ఇప్పుడు తన కొత్త ప్రాజెక్ట్‌తో తిరిగి రావడంతో పాటు ప్రాణాపాయం నుంచి బయటపడిన తర్వాత చేసిన ఈ పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది

విజయ్ దేవరకొండ ‘రణబాలి’కి ఓటీటీలో అద్భుతమైన స్పందన

నెట్‌ఫ్లిక్స్‌లో ట్రెండింగ్!



విజయ్ దేవరకొండ హీరోగా, రష్మిక మందన్న హీరోయిన్‌గా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా ‘రణబాలి’ ఇటీవల నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా విడుదలై సంచలన విజయాన్ని నమోదు చేస్తోంది. థియేటర్ల తర్వాత డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో అడుగుపెట్టిన ఈ చిత్రానికి ఊహించని విధంగా భారీ స్పందన లభిస్తోంది. ముఖ్యంగా హిందీ ప్రేక్షకులతో పాటు వివిధ భాషల ప్రేక్షకులు ఈ సినిమాపై తీవ్ర ఆసక్తి చూపుతున్నారు. ఈ చిత్రంలో చూపించిన చారిత్రక సంఘటనలు, బ్రిటిష్ కాలం నాటి పరిస్థితులు ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్దఎత్తున చర్చకు దారితీశాయి. కొంతమంది బ్రిటన్ నెటిజన్లు సినిమాలో చూపించిన బ్రిటిష్ పాలన విధానాలపై స్పందిస్తుండగా, మరికొందరు వలసవాద పాలనలో భారతీయులు పడిన నష్టాలు మరియు జరిగిన దారుణాలను గుర్తుచేస్తూ పోస్టులు పెడుతున్నారు. మరోవైపు, ఈ సినిమాలో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. వీరిద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ, పవర్‌ఫార్మెన్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయని, జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా అద్భుతంగా నటించారని నెటిజన్లు కొనియాడుతున్నారు. దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ టేకింగ్, చరిత్రను నిజాయితీగా తెరకెక్కించిన విధానంపై కూడా ప్రశంసల జల్లు కురుస్తోంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రానికి అజయ్-అతుల్ సంగీతం అందించగా, టి-సిరీస్ సమర్పించింది. మొత్తానికి ఓటీటీలో వస్తున్న రెస్పాన్స్‌తో ‘రణబాలి’ సినిమా సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతోంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,